10.10.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:41 ఏడిప్రతి రూ.2.00లు Phone: 327354 Regd. No. HNL 18

జిల్లా రాజకీయం

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి



VIMAL ఓన్లీ విమల్
మిల్స్ షోరూం
గాంధీబొమ్మ సెంటర్
ట్రంకురోడ్డు, నెల్లూరు
ఫోన్: 320257
సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్, డ్రెస్ మెటీరియల్స్

తన గోతిలో తానే పడిన కోట్ల!

జనార్దనరెడ్డిని వంటరివాడిని చేద్దామనుకొంటే అందరు రాష్ట్రనేతలూ నెల్లూరుకు తరలిపోయి కోట్లను వంటరివాడిగా మిగిల్చారు!

అటు తిరిగి, ఇటు తిరిగి నెల్లూరులో జిల్లా స్థాయిలో జరపతలపెట్టిన స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారిపోయింది. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు ఎక్కడ ఏ ఇద్దరు ఆంధ్ర కాంగ్రెస్ వాదులు కలిసినా - చర్చ దీనిపైనే జరుగుతున్న దిప్పుడు. ఒక జిల్లా స్థాయి కార్యక్రమానికి ఇంత విస్తృత ప్రచారం లభించడం విశేషం.

ఇందుకు కాంగ్రెస్ వాదులందరూ కోట్ల విజయభాస్కరరెడ్డి గారికి థ్యాంక్స్ చెప్పాలి. తనకోపమే తన శత్రువన్న సుమతీ శతక పద్యం చిన్నప్పుడు చదివినట్లు లేదాయన. అది జ్ఞాపకం వుండి వుంటే - ఈ సభ విషయంలో అంతగా చిర్రుబుర్రులాడి చికాకు తెచ్చుకొని వుండేవారు కారు.

నెల్లూరులో జరిపేవి స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు కాబట్టి - ఇందులో వ్యక్తిగత రాజకీయాలేవి లేవు కాబట్టి, రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులందరూ ఇందులో పాల్గొని, దీన్ని కాంగ్రెస్ సమైక్య వేదికగా వాడుకోవాలని పిలుపిచ్చారు మాజీ ముఖ్యమంత్రి ఎన్. జనార్దనరెడ్డి. అందరు నాయకులకూ స్వయంగా తానే ఆహ్వానం అందజేశారు. ఆ పిలుపుకు - వస్తాననో, రాననో ఒక్కమాట చెప్పి, సరిపెట్టుకొని వుంటే విజయభాస్కరరెడ్డి పరువు నిల్చి వుండేది. కాని ఆయనకు క్షణంలో ఏ చిత్రభ్రమణం జరిగిందో కాని - తాను రాకపోవడమే కాక, ఈ సభలకు ఎవరూ పోవడానికి లేదని హుకుం జారీ చేశారు.

టైం తీసుకొని నాలుగైదు చోట్ల తిరగడం అవసరమని మరొక వాదం లేవదీశారు. ఈ రెండింటితో కేసరి ఆగిపోతాడని భావించారాయన. కాని కేసరి - వృద్ధ కాంగ్రెస్ వాది; అంత సులభంగా టోకరా పడడు. విజయ భాస్కరరెడ్డి మాటలను లక్ష్యపెట్టకుండా నెల్లూరు పర్యటన నిలువరించడానికి ప్రయత్నించారు. అది కేవలం జిల్లా స్థాయి సభ కాబట్టి ఎఐసిసి అధ్యక్షుడు పాల్గొనడం బాగుండదని ఒక వాదం; తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు వస్తున్నప్పుడు ఒకే కార్యక్రమానికి పరిమితం కావడం బాగుండదని, కొంత విజయభాస్కరరెడ్డి స్వీడుకు బ్రేకు వేయాలన్నది ఆయన సంకల్ప మంటున్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఈ మధ్య కోట్ల బోక్యం పెరిగిపోయింది. రాష్ట్ర పిసిసిని తన గుప్పెట్లో వుంచుకున్నాననన్న అహంకారంతో కేసరిని నియంత్రించ చూడడం విజయభాస్కరరెడ్డి చేసిన ప్రథమ తప్పిదం. ఢిల్లీ నేతల ఆలోచనా వైఖరులు - ఎప్పుడూ ఇతరుల ఎదుగుదలను సహించవు.

ఇంకొక ప్రక్క రాష్ట్రంలో తతిమా నాయకులు నెల్లూరుకు వెళ్లకుండా నిల్పాలని కోట్ల చేసిన ప్రయత్నమూ విఫలమైంది. డాక్టర్ వై.ఎస్, వెంకటస్వామి, హనుమంతరావు తదితరులంతా నెల్లూరు వెళ్లడానికి నిర్ణయించు కోవడంతో కోట్ల హతాశుడై పోయాడు. జనార్దనరెడ్డిని వంటరి వాడిని చేద్దామని తాను ప్రయత్నిస్తే - తాను వంటరి వాడిపోయాడాయన. ఇది వూహించని పరిణామం. అందుకే



'తన కోపమే తనకు శత్రువు"

పెద్దలంటారు - ఎవరు తీసిన గోతిలో వారే పడతారని!

సీతారాం కేసరి తన మాట విన్పించుకోకుండా నెల్లూరుకు వెళ్లడంతో ఢిల్లీలో తన పలుకుబడి తగ్గిందని రాష్ట్ర కాంగ్రెస్ వాదులు భావిస్తారేమోననే సందేహం ఒక ప్రక్క; తాను పద్దన్నా అందరు రాష్ట్ర నేతలూ రైల్లెక్కడంతో రాష్ట్రంలో తన మాట ఎవరూ వినరనే అభిప్రాయానికి ఢిల్లీ పెద్దలు వస్తారేమోననే శంకతో ఇంకొక ప్రక్క సతమతమై పోతున్నాడు విజయభాస్కరరెడ్డి.

అయితే సాధారణ కార్యకర్తలలో మాత్రం ఈ సభ, దానికి సంబంధించిన పరిణామాలు సంతోషం కల్గిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ వాదులందరూ ఐక్యమైతే తెలుగుదేశాన్ని ప్రతిఘటించడం సులభమనే అభిప్రాయం అందరిలో వుంది. ఆ కోరిక, నెరవేరేందుకు ఈ సభ ఉపకరిస్తుందన్న విశ్వాసం కల్గడంతో సాధారణ కార్యకర్తలు ఎంతో సంతోషిస్తున్నారు.

చంద్రబాబుకు చలిజ్వరం!

మోహన్‌బాబు నోరువిప్పితే తన గుట్టురట్టయి పోతుందని హడలిచస్తున్నాడు ముఖ్యమంత్రి

చంద్రబాబు సమస్యలో పడిపోయాడు. తన ప్రాణ స్నేహితుడు వ్యాపార భాగస్వామి, సినీ నటుడు మోహనబాబు తనపై తిరుగుబాటు ప్రకటించడంతో పెద్ద ఇబ్బందిలో ఇరుక్కపోయాడు ముఖ్యమంత్రి.

రాజ్యసభ సభ్యుడుగా మోహనబాబు పార్టీ వదిలిపోతే చంద్రబాబు లెక్కచేసి వుండడు. పార్టీ లోపల ఆయన తనతో తీసుకొనివెళ్ల గల్గినవారెవ్వరూ లేరు; పార్టీ బలాబలాలపై దాని ప్రభావం ఏమాత్రం పడదు. కాని మోహనబాబుతో వచ్చిన అసలు చిక్కు - అతడికి తన రహస్యాలన్నీ తెలియడం; నమ్మిన స్నేహితుడు కాబట్టి చాలా కాలం నుంచి తన మనసులోని మాటలు అతడికి చెప్పడం చంద్రబాబుకు అలవాటు. ఆ రహస్యాలు - వ్యక్తిగత వ్యసనాలకు సంబంధించీ వున్నాయి; వ్యాపార లావాదేవీలకు సంబంధించీ వున్నాయి; రాజకీయ మతలబులకు సంబంధించి వున్నాయి. చంద్రబాబుకు ఎక్కడెక్కడ ఏఏ ఆస్తులున్నాయో, వాటి విలువ ఎంతెంతో, అవి ఎవరెవరి పేర్లతో బినామీగా వున్నాయో మోహన్‌బాబుకు స్పష్టంగా తెలుసు. అవన్నీ బయటకు వస్తే కొంపమునిగి పోతుంది. తాను నిజాయితీగా పరిపాలన చేస్తున్నానని, అవినీతిని నిర్మూలిస్తున్నానని ప్రజలను మభ్యపెట్టి, ఉపన్యాసాలు దంచుతూ బ్రతుకుతున్నాడు. తన వెనుక వుండే ఆస్తుల బాబితా బయటకు వస్తే - ఆ మాటలు ఇక ఎవరూ నమ్మరు. జనంలో తన ప్రతిష్ట మంట కలిసిపోతుంది.

కారప 11 పేజీలో



రేపే ప్రారంభం
నూతన ఏ.సి. షోరూం
ఉదయం గం॥ 10-40 ని॥లకు

నూతన మెగా షోరూమ్ ప్రారంభోత్సవ సందర్భమున విజయదశమి కానుక!

ప్రారంభకులు: సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గారు
సి.ఎం.ఐ.పై. శాఖామాత్యులు
ముఖ్య అతిథి: ఆనం వివేకానందరెడ్డి గారు
మునిసిపల్ ఛైర్మన్, నెల్లూరు.

12-10-97 నుండి 19-10-97 వరకు రాళ్ళు ఖరీదు, తరుగులు, కూలీలు లేకుండా 22 క్యారెట్స్ బంగారు ఆభరణములు అమ్మబడును.

స్పెషల్ ఆఫర్: కెంపులు, పచ్చలు, K.D.M. బంగారు ఆభరణములపై ప్రత్యేక తగ్గింపు కలదు.

సి. రామిరెడ్డి
జీ రాజ్యలక్ష్మీ జ్యూయలర్స్ & వాచ్‌బ్రోకర్స్,
సి. రాఘవరెడ్డి, రాఘవ అపార్ట్‌మెంట్స్

CMR

సి. భాస్కరరెడ్డి
M.B.B.S., M.S., (FRCS) GEN. SURGERY

మోహన్‌రెడ్డి జ్యూయలర్స్
కాకరవారివీధి, చిన్నబజారు, నెల్లూరు. ☎ 327549 (S), 327650 (R)



గొప్ప అవకాశం: 12-10-97 నుండి 19-10-97 వరకు 10,000 రూ॥లు పైన బంగారు ఆభరణములు కొన్న వారికి CMR డిస్కౌంట్ కార్డు పొందవచ్చును. ఈ కార్డుపై మీరు బంగారు కొన్న రోజునుంచి 60 రోజులలోపు రాళ్ళు, తరుగులు, కూలీలు లేకుండా మరొకసారి ఈ అవకాశమును ఉపయోగించుకోవచ్చును.

షేర్ల మాయాజూదం కొంపలార్పేస్తూంది!

ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు చిహ్నంగా వుండవలసిన షేర్ మార్కెట్ జూదశాలగా మారిపోయింది. భారత దేశం దురదృష్టం అది. బొంబాయి స్టాక్ ఎక్ఛేంజి, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజి ముగింపు సమయం, సెటిల్‌మెంట్ తేదీల తేడాను ఆసరాగా చేసుకొని కొందరు బడా జూదగాళ్లు క్రీడ ఆడుతున్నారు. ఎన్‌సిఇకి సాయంత్రం 3 గంటలకు క్లోజింగ్ అయితే, బిఎస్‌ఇకి 3.30 వరకు గడువు వుంది. అందువల్ల 3 గంటల తర్వాత షేర్ ధరలు పడగొడు తున్నారు. ప్రక్కరోజు ఉదయం ఆ పడిపోయిన ధరలతో ఎన్‌సిఇ ప్రారంభ మౌతుంది. అది చూచి ఇన్వెస్టర్లు భయపడి మరింత తక్కువ ధరలకు అమ్మేస్తారు. మధ్యాహ్నం తర్వాత తిరిగి ఆ షేర్ల ధరలు పెంచేస్తారు.

ఎన్‌ఎస్‌ఇలో ప్రతి బుధవారం మాత్రం ధరలు నిలకడగా పెంచుతున్నారు; మంగళ వారం వారికి సెటిల్‌మెంట్ తేది; బిఎస్‌ఇలో సెటిల్‌మెంట్ శుక్రవారం జరుగుతుంది. ఈ తేడాను బిఎస్‌ఇ బ్రోకర్లు బాగా వాడుకొంటున్నారు.

పెద్దపెద్ద బ్రోకర్లు ఈ రెండు

బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇ సమయ తేడా జూదగాళ్లకు వరంగా మారింది; రాత్రికి రాత్రి లక్షాధికారులు భిక్షాధికారులై పోతున్నారు; సింగిల్ నంబర్ లాటరీ కంటే డేంజర్‌గా వుంది!

ఎక్ఛేంజిల మీద ఆడే జూదం సింగల్ నంబర్ లాటరీల కంటే ప్రమాదకరంగా, విస్తృతంగా జరుగుతూంది. ప్రతి సెకండుకూ మారిపోయే ధరలతో ఇన్వెస్టర్లకు పిచ్చెక్కి పోతున్నది. కంప్యూటర్ ట్రేడింగ్ వచ్చినప్పటి నుంచీ ఇదే పరిస్థితి. రాత్రికి రాత్రి కొందరు లక్షాధికారు లౌతుంటే, అధిక భాగం భిక్షాధికారులుగా మారి పోతున్నారు. ఈ జూదంలో సంపాదించే వారి సంఖ్య 5 శాతమైతే – నష్టపోయే వారి సంఖ్య 95 శాతం. విదేశాలలో వుండే క్యాసినోల కంటే అధికంగా ఇందులో జూదం జరుగు తూంది. ఈ మధ్యకాలంలోనే లక్ష కోట్ల రూపాయలకు పైగా ప్రజలు నష్టపోయి వుంటారని అంచనా. ప్రైమరీ మార్కెట్‌లో వచ్చే నష్టం కంటే ఇది ఎన్నోరెట్లు అధికం.

ఈ జూదక్రీడలో పెద్ద పెద్ద చేతులు పనిచేస్తున్నాయి. అందువల్లే ప్రభుత్వం దానిని చూస్తూ వూరకుండి పోతున్నది. ఆర్థిక సంస్కరణల ఫలితంగా సులభతరమైన కంప్యూటర్ ట్రేడింగ్ వచ్చిందని; దానితో షేర్ల లావాదేవీలలో ట్రాన్స్‌పరెన్సీ వుంటుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. ఆర్థిక మంత్రి సైతం ఈ మోసపూరిత వ్యాపారాన్ని పట్టించు

కొరవ 11 పేజీలో

ముందున్నది ముసళ్ల పండగే!

రోజురోజుకు పెరిగి పోతున్న ద్రవ్యలోటు భారత ఆర్థిక వ్యవస్థను సంక్షోభితం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వో ద్యోగులకు ఒక్కసారిగా 40 శాతం జీతాలు పెంచడంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరిగి పోయింది. పబ్లిక్ సెక్టార్ సంస్థలు విపరీతంగా అప్పులు చేస్తున్నాయి. ఇంకొక ప్రక్క పన్నుల వసూలు సక్రమంగా లేదు. బడ్జట్ అంచనాల మేర కూడా పన్నులు వసూలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో రూపాయికి 45 పైసలు వడ్డీ చెల్లింపులకే సరిపోతున్నది. ద్రవ్యలోటు జిడిపిలో 5 శాతం దాటిందని అంచనా.

ఈ విపరీత పరిణామం చూసి, అమెరికాకు చెందిన 'స్టాండర్డ్ అండ్ పూర్' సంస్థ భారత దేశంలో కొత్త పెట్టుబడులకు ఇచ్చే రేటింగ్‌ను 'పాజిటివ్' నుంచి 'స్టేబుల్'కు తగ్గించింది. ఆ ప్రకటన ప్రభావం అపారం. ఈ రేటింగ్‌ను విదేశీయులు గుడ్డిగా విశ్వసిస్తారు. అందువల్ల విదేశాల నుంచి వచ్చే కొత్త పెట్టుబడులు ఠీణిస్తాయి. ఫలితంగా పారిశ్రామిక ప్రగతి అడుగంటు తుంది.

ప్రైమరీ మార్కెట్ పుంజుకొని పెట్టుబడులు వచ్చే పరిస్థితి వుంటే ఈ ప్రమాదం నుంచి గట్టెక్కవచ్చు. కాని ఆ ఆశ కన్పించడం లేదు. నెలకు ఒక పబ్లిక్ ఇష్యూ వచ్చినా ప్రజలు పట్టించు కోవడం లేదు. ఇదివరకు వారానికి పది,

షేర్‌కాలం
డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

పదిహేను ఇష్యూలు వచ్చి సబ్‌స్క్రయిబ్ అవుతుండేవి. ఒక్క బ్యాంకు షేర్లలో మాత్రమే ప్రజలు పెట్టుబడులు పెడుతున్నారు. 1992-95 మధ్య కాలంలో పబ్లిక్ ఇష్యూలలో పెట్టుబడులు పెట్టినవారు లక్ష కోట్ల రూపాయల పైన నష్టపోవడమే ఇందుకు కారణం. మ్యూచ్యువల్ ఫండ్స్‌ను నమ్మినవారూ మునిగి పోయారు. అన్ని ఫండ్‌ల యూనిట్ ధరలు ముఖ విలువ

కొరవ 11 పేజీలో

అంబేద్కర్ దేశభక్తిని శంకించడం అన్యాయం!

గాంధీ పిలుపుకంటే పదేళ్ల ముందే బ్రిటీషు వారిని 'క్విట్ ఇండియా' అని హెచ్చరించాడు అంబేద్కర్!

నా చిరకాల మిత్రుడు, జిల్లా స్వాతంత్ర్య సమర యోధుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. దేవదానం 'జమీన్‌రైతు' పత్రికలో సెప్టెంబర్ 5, 12 తేదీలలో ప్రచురించిన వ్యాసాన్ని కుతూహలంగా చదివాను.

దేవదానం గారు తన వ్యాసాలలో అంబేద్కర్‌కు న్యాయం చెయ్యలేదని పిస్తుంది. అంబేద్కర్ రిస్టులమని చెప్పుకొని గాంధీజీని దూషించేవారు చేస్తున్న పొరపాటునే దేవదాసం కూడా చేశారన్పిస్తుంది. గాంధీ మీద అభిమానం తెలపడానికై, అంబేద్కర్ సాధించిన విజయాలను తక్కువ చెయ్యడం ఎంతవరకు సబబు? అంటరానితనం పోగొట్టడంలో అంబేద్కర్ పాత్ర దాదాపు ఏమీలేదు అనడం మాత్రం చాలా అన్యాయం. అంబేద్కర్ కేవలం ప్రకటనలకు, పుస్తకాలకు మాత్రం పరిమితమైనా రనడం వాస్తవాలను విస్మరించడ మంది.

దక్షిణాఫ్రికాలో తెల్లజాతి వారి చేతుల్లో తాము అనుభవించిన అవమానాలకు, మనదేశంలో అంటరాని వారు అనుభవిస్తున్న అవమానాలకు దగ్గరి పోలిక లున్నాయన్న విషయాన్ని 19వ శతాబ్దపు చివరి దశకంలో గోపాలకృష్ణ గోఖలే గారు గాంధీగారి దృష్టికి తెచ్చిన విషయం వాస్తవం. కానీ 1920కి పూర్వమే కాంగ్రెస్ పార్టీ అంటరానితనం నిర్మూలన తన ముఖ్య లక్ష్యాలలో ఒకటిగా తీర్మానించడం గాంధీగారి ప్రేరణ వల్లనే అనడం వాస్తవం కాదు. కాంగ్రెస్ అటువంటి తీర్మానాన్ని చేసివుంటే దానికి ప్రేరణ గోఖలేనని మనం ఖచ్చితంగా చెప్పవచ్చు; 1920కి పూర్వం గాంధీకి కాంగ్రెస్‌లో అంత పలుకుబడి వుండింది కాదు. గోఖలేకు ప్రేరణ 19వ శతాబ్దంలో మహారాష్ట్రలో సామాజిక విప్లవానికి కృషి చేసిన మహాత్మా పూలే.

గాంధీజీ అంటరాని తనానికి వ్యతిరేకంగా 1933లో ఉద్యమం ప్రారంభించారు. గాంధీగారి శిష్యులు అంటరాని పిల్లలకు హాస్టల్స్ నెలకొల్పడం 1933 తరువాతనే జరిగింది. కానీ అంబేద్కర్ 1924లోనే 'బహిష్కృత హితకారిణీ సమాజాన్ని' ఏర్పరచి, అంటరాని వారి పిల్లల కోసం స్కూళ్లు, హాస్టళ్లు నెలకొల్పారు.

అంబేద్కర్ పుస్తకాలు వ్రాయడానికి, ప్రకటనలు చేయడానికి మాత్రమే పరిమితం కాలేదనడానికి రెండు ఉదాహరణలు తీసుకోవచ్చు. మొదటిది 1927లోని మహద్ సత్యాగ్రహం – సవర్ణ హిందువుల ఆంక్షలను ధిక్కరించి అంటరాని వారు మహద్ చెరువులో నీళ్లు ముంచు కోవడం. అంబేద్కర్ గారు పది, పదిహేను వేల మంది దళితులను ఈ పోరాటానికి గాను సమీకరించారు.

మధురాంతకం మాధవరావు

రెండవది – 1928, '30 మధ్య కాలంలో జరిపించిన కాలారాం దేవాలయ ప్రవేశ పోరాటం. నాసిక్‌లోని ఈ రామాలయం లోనికి అంటరానివారు ప్రవేశించ డానికి జరిపిన పోరాటమిది. ఇందులో సత్యాగ్రహ రూపం వుండింది, న్యాయస్థానాల్లో పోరాటమూ జరిగింది. దీనికి డాక్టర్ అంబేద్కర్ సారథి.

రాజ్యాంగ రచనా కమిటీ ఛైర్మన్‌గా అంబేద్కర్ పేరును గాంధీ సూచించ డానికి కారణం, దేవదానం చెప్పినట్లు "హరిజనులకు కల్పించవలసిన రాయితీలు, ఇతర సౌకర్యాలు రాజ్యాంగంలో క్షుణ్ణంగా పొందుపరచ గలడనే నమ్మకంతో" మాత్రమే కాదు. 1932లో జరిగిన రెండవ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లోని చర్చల్లో అంబేద్కర్ ప్రపంచంలోని ఎన్నో దేశాల రాజ్యాంగాల నుండి ఉదాహరణలు ఉటంకించడాన్ని జ్ఞాపక ముంచుకొన్నారు. 1946లో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, గాంధీ గారిని కలిసి రాజ్యాంగ రచనా సంఘానికి ఛైర్మన్‌గా ఇంగ్లండు నుంచి సర్ ఐవార్ జెన్నింగ్స్‌ని పిలిపించాలనుకొంటున్నా మన్నారు. సర్ ఐవార్ జెన్నింగ్స్ రాజ్యాంగం మీద రాసిన పుస్తకాలు అప్పటికే ఎన్నో దేశాల యూనివర్సిటీలలో పాఠ్య పుస్తకాలుగా వుండినాయి. అయితే గాంధీగారు, "అంతటి వాడు మనదేశంలోనే వున్నాడు, అతడే డాక్టర్ అంబేద్కర్" అన్నారు. కాబట్టి, గాంధీ ఆ సలహా ఇవ్వడానికి కారణం అంబేద్కర్ ప్రతిభను గుర్తించడమే!

దేవదానం పరోక్షంగా వ్యక్తం చేసినట్లు – ఆస్తిహక్కుని ప్రాథమిక హక్కుల్లో చేర్చి పని హక్కుని చేర్చనందు వల్ల పేదలకి కీడు జరిగిందని నేనూ ఒప్పుకొంటున్నాను. కానీ, ఇవి రెండు అంబేద్కర్ అభిప్రాయాలకు వ్యతిరేకంగా జరిగాయని గుర్తించు కోవాలి. భూమి విషయంలో అంబేద్కర్ తన నమ్మకాన్ని రాజ్యాంగ రచనకి పూర్వమే వెలిబుచ్చి వున్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం దేశంలోని భూమినంతా జాతీయం చెయ్యాలి. జాతీయం చేయబడిన భూమిని గ్రామ స్థాయిలో వ్యవసాయంలో కాయకష్టం చేసేవారి సహకార సంఘాల ద్వారా సాగు చేయించాలని. ఇటువంటి అభిప్రాయం వున్న వ్యక్తి భూకామందుల ఆస్తులను కాపాడ పూనుకొన్నా రనడం న్యాయం కాదు.

మరోచోట అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాడు. ఆయన కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీలో గాని, నెహ్రూ మంత్రి వర్గంలో కాని చేరడం కాంగ్రెస్ పార్టీ గెస్టుగా మాత్రమే అని గుర్తుంచు కోవాలి. కనుక రాజ్యాంగం ద్వారా, న్యాయ–కార్మిక మంత్రిత్వ శాఖల ద్వారా హరిజనులకు జరిగిన మేలు, సమకూడిన లాభాలు కాంగ్రెస్ పార్టీ పాలసీలోని భాగమేనని..." అన్నారు దేవదానం. హరిజనులకు జరిగిన మేలు కాంగ్రెస్ పార్టీ పాలసీలో భాగమై నప్పుడు, రాజ్యాంగం ద్వారా బీదలకు కలిగిన కీడు కూడా కాంగ్రెస్ పార్టీ పాలసీలో భాగమేనని దేవదానం

కొరవ 11 పేజీలో

POSH HOUSE IN POSH LOCALITY FOR SALE

నెల్లూరు టౌన్ సెంటర్, శాంతినగర్‌లో 71 అంకణాల స్థలం అందులోని క్రిందాపైన సుమారు 35 అంకణాల కట్టుబడి గల అన్ని ఆధునిక వసతులుగల ఇల్లు అమ్మబడును.

Contact: Phones
Nellore - 320221

ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌన్ మూలపేట తిక్కవరపు రామిరెడ్డి బంగళా ప్రక్కన 44 అంకణముల ఖాళీ స్థలంలో 22 అంకణముల కట్టుబడి కలిగిన ఇల్లు అమ్మబడును.
కావలసినవారు ఈ క్రింది వారిని సంప్రదించండి.

జి. రఘునాథరెడ్డి,
20/23, రాజాగారి వీధి, మూలపేట, నెల్లూరు-524 003

ప్రజలు బ్రతికే దెట్లా?

కేంద్ర ప్రభుత్వ లెక్కల్లో ద్రవ్యోల్బణం దినదినానికి తగ్గిపోతూంది. ఇన్‌ఫ్లేషన్ ఇండెక్స్ పదకొండేళ్ల కనిష్ట స్థాయికి పడిపోయిందని, ఇదొక రికార్డు అని చంకలు తట్టుకొంటున్నారు ఆర్థిక మంత్రి. కాని వాస్తవంలో పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. ప్రజలు వాడే ప్రతి వస్తువు ధరా విపరీతంగా పెరిగి పోతున్నది. కూరగాయలు సైతం కొనితినే పరిస్థితి కన్పించడం లేదు. ఆర్‌టిసి, రైలు ఛార్జీల పెంపకంతో ప్రయాణ ఖర్చులు పెరిగి పోయాయి. చదువుకయ్యే వ్యయం అపరిమితంగా మారింది. వస్త్రాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. కాఫీపొడి కూడా కొనలేక పోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పైపైకి వెగబ్రాకడం తప్ప, క్రిందకు దిగడం లేదు.

ఇంకొక ప్రక్క ప్రజల ఆదాయంలో మార్పులేదు. ఆర్థికమాంద్యం అని పిలవాల్సిన తీరులో వాతావరణం ఏర్పడడంలో ఎక్కడి వ్యాపారాలక్కడ స్తంభించి పోయివున్నాయి. ప్రజల చేతిలో డబ్బు మారకం కనీస స్థాయిలోనూ జరగడం లేదు. తినడానికి, కట్టుకోవడానికి తప్ప మరిదేనికి వ్యయం చేయాలన్నా మధ్య తరగతి కుటుంబీకులకు చేతిలో పైసలాడడం లేదు. ప్రభుత్వోద్యోగులు మాత్రమే నికరంగా నెలకింతని జీతం సంపాదించ గల్గుతున్నారు. ప్రైవేటు కంపెనీలలో పని చేసే కోట్లాది చిరుద్యోగుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది. చిరు వ్యాపారుల గోడు చెప్పనలవి కానిది.

కేంద్రంలో ప్రభుత్వం బలహీనం కావడమే ఈ దుస్థితికి కారణం. ఆర్థిక వ్యవస్థ సౌష్టవం కల్గించే ఏ చర్యను చేపట్టడానికీ ఆర్థికమంత్రి సాహసించలేక పోతున్నాడు. ఫలితంగా ఇటు ప్రజలలోనూ, అటు విదేశాలలోనూ ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం సడలిపోతున్నది. షేర్ మార్కెట్ దివాలాకోరు తనానికి ప్రథమ కారణం అదే. షేర్ల ధరలు ఎప్పటికప్పుడు కనీస స్థాయికి పడిపోవడం వల్ల దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల షేర్ల విలువను కోల్పోయారు ప్రజలు. రియల్ ఎస్టేట్ ధరల పతనంతో మరొక రెండు లక్షల కోట్ల నష్టమైనా వచ్చి వుంటుంది. దేశం మొత్తం మీద ఈ మాంద్యం వల్ల తక్కు - మరి ముఖ్యంగా నల్ల తక్కు పెట్టెల్లో నుంచి బయటకు రావడం లేదు. ఏ కొందరి వద్దో అది బంధింపబడి వుంది. తక్కు మారకం తగ్గడంతో వ్యాపారాలు అతుగంటి పోతున్నాయి. అభివృద్ధి అంతరించి పోతూంది. కొత్త ఉద్యోగుల కల్పన లేదు. నిరుద్యోగం దినదినానికి భయంకరంగా తయారౌతుంది. మధ్యతరగతి కుటుంబీకులు ఈ పరిణామానికి తెలియకుండా నలిగిపోతున్నారు.

ఒక ప్రక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికెగియడం; మరొక ప్రక్క ఆస్తుల విలువలు పాతాళానికి పడిపోవడం - మన ఆర్థిక వ్యవస్థ అనారోగ్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపుతున్నాయి. ఆర్థిక సంస్కరణలు దేశానికి మేలుకంటే కీడే అధికంగా చేస్తున్నాయా అన్న భయం కల్గుతున్నది. చట్టాలను సవరించి, సరళీకరించి దేశంలోకి విదేశీయుల ద్వారా కొత్త పెట్టుబడులు, కొత్త ఉపాధి అవకాశాలు, ఉత్పాదకత పెంచుకోవలసింది పోయి - కేవలం కోకోకోలాలు, అంకుల్ చిప్స్, కెల్లాగం మొక్కజొన్న అటుకుల వ్యాపారాలకు తలుపులు తెరిచారు మన నేతలు. విదేశీ బ్రాండు దివిలు, ఫ్రిజ్‌లు ఇండియాలో దొరకడం తప్ప - ఆర్థిక సంస్కరణల వల్ల దేశంలో పారిశ్రామికాభివృద్ధి కన్పించడం లేదు. చైనా వంటి దేశాలు ఆర్థిక సంస్కరణలతో విదేశీయుల చేత లక్షలాది కోట్ల రూపాయలను పరిశ్రమలపై పెట్టుబడులు పెట్టించి తమ ప్రజల జీవన స్థాయిని పెంచుకో గల్గుతుంటే - మన వారు మాత్రం విఫలమౌతున్నారు.

ఈ దుస్థితికి కారణం - కేంద్ర ప్రభుత్వ అస్థిరతే! తలొక దిక్కుకు లాగే పదమూడు పార్టీల సంకీర్ణ కూటమి పట్ల నమ్మకం లేకనే ఎవరూ భారత దేశంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావడం లేదు. పెట్టుబడులు పెట్టడం లేదు. ఆర్థిక మంత్రి సైతం భిన్న దృక్పథాలు కల్గిన రాజకీయ పార్టీలన్నిటికీ ఆమోద యోగ్యంగా విధానాలు రూపొందించ లేక చేతులెత్తేస్తున్నాడు. ఏది చేసినా ఎవరో ఒకరి నుంచి అభ్యంతరం వస్తుంటే ఎంత పెద్ద మేధావులూ చేయగల్గిన దేముంది?

పరిస్థితి ఇట్లానే మరికొంత కాలం కొనసాగితే - జనం అల్లాడి పోవలసి వస్తుంది. ఆదాయం పెరగకుండా, వ్యయం మాత్రం పెరిగితే ఏ కుటుంబం తట్టుకోగలదు? విద్యావసర వస్తువుల ధరలు నియంత్రించాల్సిన ప్రభుత్వం - ఉద్యోగుల జీతాల కోసం రైలు ఛార్జీలు, పెట్రోలు ధరలు, కస్టమ్స్ సుంకాలు పెంచుతున్నది. అది ప్రజలకు ఇంకా పెద్ద భారంగా పరిణమిస్తుంది.

ఈ దుస్థితి ఎల్లకాలం కొనసాగడానికి వీలు లేదు; కొనసాగితే ప్రజలు బ్రతక లేరు. ఇందుకు ఏదో ఒక పరిష్కారం కావాలి. ఆర్థిక సంస్కరణలను మరింత శాస్త్రీయంగా జరిపించి పారిశ్రామికాభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలి. భారతదేశం అభివృద్ధికి చిన్న పరిశ్రమలు, వ్యవసాయం కీలకమైనవి. దురదృష్టవశాత్తు ఆ రెండింటినీ విస్మరిస్తున్నారు ఆర్థిక మంత్రులు. బ్యాంకులైతే ఈ రెండు రంగాలకూ అప్పులివ్వడం మానేశాయి. ఈ ధోరణి మార్చుకొని ఈ రెండు రంగాలను ప్రోత్సహిస్తే తప్ప ఆర్థికాభివృద్ధి సత్వరంగా జరగదు. ప్రజల కష్టాలూ తీరవు.

జమీన్‌రైతు

10.10.47

పేజీలు:12 వెల:0-2-0

నెల్లూరు ముచ్చట్లు

మునిసిపల్ ఎన్నికలు

గతం గతః కావున గతాన్ని మరచిపోండి - అనుకొన్నట్లుగా కాంగ్రెసుదే ఘన విజయం. కావున మిగతా వారందరూ కూడ కాంగ్రెసుతోనే చేతులు గలిపి పురపాలన సాగించండి.

ఇకపోతే చైర్మన్ ఎన్నిక 15 తేది మధ్యాహ్నం 3 గం.లకు మునిసిపల్ ఆఫీసులో జరుగుతుంది. ఛైర్మన్‌కు తగాదా వస్తుందా అనే సంశయమే లేకుండా వున్నది పరిస్థితి. రాష్ట్ర కాంగ్రెసు వాళ్లు గూడ 'ఫార్మల్' గా చెక్కులో చెవ్రాలు చేసి పంపుతాము అసామి పేరు మీరే భర్తి చేసుకోండి అనబోతారు కావున నలుగురికి నచ్చజెప్పు గలిగిన ఒకమాట మీద నిలబెట్ట గలిగిన వ్యక్తి మీదనే ఆధారపడి వుంటుంది. 5వ తేది హిందూ సభవారు గాంధీ పటాన్ని ఊరేగించారు. దాన్ని గాంధీ ఉత్సవం అనే దానికంటే చేర్మన్ పదవిని కాంక్షించే పైడా సుబ్బరామయ్య గారి ఉత్సవ మంటేనే సచ్చినట్లుంటుంది.

5 వేలు విరాళం

శ్రీ కస్తూరి దేవి విద్యాలయానికి బెజవాడ గోపాలరెడ్డి గారు తన అన్న స్వర్గీయ చంద్రశేఖర రెడ్డి పేరుతో భవన నిర్మాణానికి 5 వేల రూపాయలు విరాళం వాగ్దానం చేశారు. రూ.2,500/-లు అప్పుడే పంపారు. పంపినందుకు ధన్య వాదాలు.

జిల్లా కలెక్టరు మార్పు

జిల్లా కలెక్టర్ జోసెఫ్‌రెడ్డి గారు మారిపోతుండిన సందర్భంలో 4 తేది సాయంకాలం ఆరోగ్య కరమైన ఒక టీ పార్టీ జరిగింది. జిల్లా మెడికల్ అసోసియేషన్ తరపున ప్రముఖ డాక్టర్లంతా వచ్చారు. తేనీటి విందనంతరం అసోసియేషన్ కార్యదర్శి మున్నగు వారు యిస్మాయిల్ గారి సేవా పరాయణతను గూర్చి మాట్లాడారు. వీరిది సర్టరీలో ఆరితేరిన చెయ్యి.

50 ఏళ్ళ క్రితం ఈ వారం

పట్టణ కాంగ్రెసు

5వ తేది ఎసి సుబ్బారెడ్డి గారధ్యక్షతన పట్టణ కాంగ్రెసు సంఘం సమావేశమై మొన్న కాంగ్రెసుకు మునిసిపల్ ఎన్నికలలో సాయపడిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. హిందూ శాస్త్ర ప్రకారం 11 తేది గాంధీ జయంతి జరుప నిశ్చయించారు.

కత్తులు

గతవారం సంచికలో నెల్లూరులో కత్తులు పట్టుకొన్నారని ప్రకటించ బడింది. ఆ సందర్భంలో పఠాన్ అబ్దుల్ ఖాన్, షేక్ కలీషా,

కొరవ 10 పేజీలో

కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయ వాదుల అవినీతి కూటమి ధ్వంసం కావాలి!

సోమశిల గురుకుల పాఠశాలలో నీటి ట్యాంకు కూలిపోయి, నలుగురు చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన విషయం. ఇంజనీరింగ్ శాఖకే తలవంపులు తెచ్చే ఈ ఘాతుకానికి కారకులైన కాంట్రాక్టర్, ఇంజనీర్లను అరెస్ట్ చేసి కేసు పెట్టాలి. అప్పుడు గాని ఇటువంటి సంఘటనలు ఆగవు. సహజంగా సిమెంటు ఆయుర్దాయం వంద సంవత్సరాలు. కాని కట్టిన సంవత్సరంట లోపే ట్యాంకు కూలిపోయి దంటే ఎంత అవినీతి జరిగి వుండాలి? ఇక్కడి గురుకుల పాఠశాలను కూడా అధ్వాన్నంగా కట్టార్లు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సోమశిల గురుకుల పాఠశాలను మూసివేసి, పిల్లలను వేరోచోటకు తరలించాలి. లేకుంటే మందలాది చిన్నపిల్లల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది. ఈ సంఘటన జరిగిన వెంటనే ఎక్స్‌గ్రేషియాను ప్రకటించిన కలెక్టర్, బాధ్యులైన వారిని కూడా వెనువెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి.

నెల్లూరు టివి నారాయణ

వ్యవస్థను మార్చాలి

సెప్టెంబర్ 29 తేది జమీన్‌రైతు సంచికలోని వార్తలను చదువు తుంటే మనసు అవేశానికి లోనయ్యింది. కండ్లేరు ఘోరం, గూడూరు ఆసుపత్రి దుస్థితి విషయం చదువు తుంటే, ఉద్రేకం తన్నుకొచ్చింది. సకల అరిష్టాలకు కారణ భూతులై లంచాలు మెక్కి పైళ్లపై సంతకాలు పెడుతున్న అధికారుల రెండు చేతుల అంగుష్టాలనూ తెగ నరకాలన్పించింది. ఒకరొకరి అండతో పెట్రేగిపోతున్న రాజకీయ నాయకుల, కాంట్రాక్టర్లు, ఇంజనీర్ల అవినీతి కూటమిని పూర్తిగా ధ్వంసం చేస్తే తప్ప ఈ దేశం బాగుపడదు.

నెల్లూరు వావిలాల అరుణాచలం

మారుతి వివాదం

దేశంలో మారుతి కార్ల తయారీ దివంగత సంజయ్ గాంధీ బుర్రలో పుట్టిన ప్రాజెక్ట్. అప్పుడు అందరూ అవహేళన చేశారు. ఇందిరా గాంధీ జపాన్ పారిశ్రామిక సంస్థ సుజుకితో

జనవాణి

ఒప్పందం చేసుకొన్న తర్వాత ప్రాజెక్ట్ బాగా వృద్ధిలోకి వచ్చింది. మార్కెట్‌లో మారుతి కార్లకు మంచి డిమాండ్ కూడా ఏర్పడింది. తరువాతి కాలంలో సుజుకి ఆ కంపెనీలో 50 శాతం భాగాన్ని సంపాదించ గల్గింది. ఈ కంపెనీకి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా డైరక్టర్‌ను నియమించడంతో, అది వివాదాలకు దారి తీసింది. కేంద్ర పరిశ్రమల మంత్రి సుజుకి కంపెనీని తక్కువ చేసి మాట్లాడడంతో ఈ వ్యవహారం కోర్టు వరకు వెళ్లింది. తమ దేశ శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మన దేశంలోనూ అభివృద్ధి చేయాలను కొంటున్న మరో విదేశీ కంపెనీతో వివాదం పెట్టుకోవడం ప్రభుత్వానికి తగదు. అందులోనూ మన రాష్ట్రానికి చెందిన తెలుగు వాడు మేనేజింగ్ డైరక్టర్ గా నియమింప బడ్డాక ఇటువంటి గొడవలు జరగడం బాధాకరం.

నెల్లూరు బివి రాధాకృష్ణయ్య

ప్రజల ప్రాణాలు ప్రభుత్వానికి పట్టవా?

ప్రజల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కే లేకుండా పోయింది. 1996 సంవత్సరంలో రాష్ట్రం మొత్తం మీద జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 7 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. బీచుపల్లి వద్ద వంతెనే, ఇప్పటికి 150 మందిని బలి తీసుకొన్నది. ఈ ప్రమాదాలకు కారణం రోడ్డు సక్రమంగా లేకపోవడమే; అధ్వాన్నపు రోడ్లపై వేలాది వాహనాలు బారులు తీరవలసి రావడం ఘోరం. రోడ్ల మరమ్మతుల విషయం ప్రభుత్వానికి పట్టడం లేదు. వంతెనలపై రెయిలింగ్స్ సక్రమంగా వుండవు. వీటి పైన ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయవు. ఆర్టీసీ బస్సులూ కండిషన్‌లో వుండవు. రూటు మార్చడం మినహా, రిపేర్ల గూర్చి అధికారులు ఆలోచించరు. ఆర్టీసి డ్రైవర్లు తమ చేతిలో 60 మంది ప్రాణాలు వున్నాయన్న సంగతిని మరచి పోయి బండి తోలుతుంటారు. ప్రతి ఒక్కరికీ ప్రజల ప్రాణాలంటే చులకన అయిపోయింది. కాని ప్రతి ఒక్కరూ ఆ ప్రజల దయాదాక్షిణ్యాలపైనే బ్రతుకుతారు.

నెల్లూరు కె రామకృష్ణారెడ్డి

సణుగుడు

* అవినీతికి నిర్వచనమేమిటి?
* కలెక్టర్ గారిదే ఈ క్రెడిట్!

అవినీతి గురించి మాట్లాడడం ఈ మధ్య ఫ్యాషనై పోయింది. వీధికొక్కో నేతలకంతా అదే వేదపారాయణం! దెయ్యాలు వేదాలు వల్లిస్తుంటే వింటున్నట్లే వుంది వీరి అవినీతి నిర్మూలనా మహోపన్యాసాల తీరు. రెండెకరాల బీదరికం నుంచి రెండు వందల కోట్ల ఆస్తిపరుడుగా ఎదిగిన చంద్రబాబు అవినీతి గురించి మాట్లాడుతున్నాడు; అతడితో అన్నిటిలోనూ భాగం పంచుకున్న మోహన్‌బాబూ అదే వాగుతున్నాడు. సైకిలకు గతి లేకుండా రాజకీయాలలో

డోలేంద్ర


చేరి మంత్రులు కాగానే బెంజ్ కార్లుకొన్న కాంగ్రెస్ నేతలూ అవినీతిని నిర్మూలించాలంటున్నారు. వీరి దృష్టిలో అవినీతి అంటే అర్థమేమిటో నాకైతే అర్థం కావడం లేదు. ఆ నిర్వచనం చెప్పే వారెవరూ నాకు కన్పించడం లేదు.

అవినీతి నిర్మూలన కోసం హైదరాబాద్‌లో మోహన్‌బాబు మౌన దీక్ష చేస్తున్నప్పుడే - ఆయన పుట్టినూర్లో, ఆయన తండ్రి - నేను నిరుపేదను కాబట్టి, ప్రభుత్వ పథకం క్రింద నాకొక మరుగుదొడ్డి మంజూరు చేయమని దరఖాస్తు పెట్టాడు, ఆ తండ్రిగారికి పది లక్షల ఖర్చుతో - సహస్రమాసోపజీవి సత్కారం జరిపించి పది రోజులు కూడాకాలేదు; ఇంతలోనే పదివేల ప్రభుత్వ గ్రాంటు కోసం తనను తాను కూటికి గతిలేని వాడిగా ప్రకటించుకొని అధికారులను దేబిరించాడాయన.

ఈ వార్తల ప్రక్కనే - దినపత్రికల్లో - రాజకీయాలలో పతనమౌతున్న విలువల గురించి మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు రామానంద తీర్థ సభలో చేసిన మహోపన్యాసం బాక్సు కట్టి ప్రచురించి వుండడం కన్పడింది. జెఎంఎం ముడుపుల కేసు వాయిదాకు అటెండై, నేరుగా కోర్టు నుంచే వచ్చి హైదరాబాదు విమాన మెక్కాడాయన. యూరియా కుంభకోణంలో 130 కోట్లు బొక్కిన దొంగల ముఠా నాయకుడు, ఆయన కుమారుడు ఆ సభలో ఆయన ప్రక్కనే వున్నాడు.

ఏమిటీ నేతల వుద్దేశ్యం? ప్రజలు గొర్రెలనా? తాము చేసే నీచపు పనులకు, చెప్పే నీతి పాఠాలకు తేడా తెలుసుకోలేనంత వాజమ్మలనా? ఎంత ధైర్యం వారికి? వీరి దృష్టిలో అవినీతి అంటే ఏమిటి? పోలీసులొచ్చి

కొరవ 7 పేజీలో



ఎస్సీ కార్పొరేషన్ మంజూరు చేసిన రుణపత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్న తిల్లా కలెక్టర్ సాంబశివరావు. మౌనప్రేక్షకునిలా మధ్యలో నిలబడి ఉన్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే దుర్గాప్రసాద.

వెయ్యికోట్లకు విద్యుత్ బోర్డు తాకట్టు- దాని ఫలితమే ఈ కరెంట్ ఇక్కట్లు!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలపై నాలుగు వేల కోట్ల రూపాయల వరకు అదనంగా పన్నులు వడ్డించడంతో పాటు ప్రొక్లయిన్, బుల్‌డోజర్ వంటి యంత్రాలను జన్మభూమి పనుల్లో వుపయోగిస్తూ నిరుపేదలకు చేయను పనిలేకుండా చేసి, నోళ్లు కొడుతున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు దత్తాత్రేయ విమర్శించారు. బిజెపి సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు 4 తేది నెల్లూరు వచ్చిన దత్తాత్రేయ టౌన్‌హాల్‌లో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. అవినీతిని అంతం చేస్తానన్న ముఖ్యమంత్రి తన భార్య పేర బంజారు హిల్స్ రోడ్ నంబర్ 12లో గల 54 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని కేవలం రెండు కోట్లకు

చంద్రబాబును తూర్పారబట్టాడు బండారు దత్తాత్రేయ

కొని అవినీతికి పాల్పడ్డారు. ఏలేరు కుంభకోణంలో ఐఎఎస్‌లను, రాజకీయ నాయకులను కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నారు. సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి, మరో రెండు వందల కోట్ల రూపాయల ఆదాయం కోసం వీధి వీధినా సారాయి బార్లు తెరిచేందుకు చేస్తున్నారని విమర్శించా రాయన. విద్యుత్ బోర్డును వెయ్యి కోట్లకు తాకట్టు పెట్టి విద్యుత్‌ను ప్రజలకు అందుబాటులో లేకుండా చేసేందుకు కుట్రపన్ను తున్నారని ఆరోపించారు. సభలో బిజెపి నాయకులు నిహెచ్ వరదయ్య, శ్యామ్ ప్రసాదరెడ్డి, హరిబాబు తదితరులు మాట్లాడారు.

ఛార్జీల పెంపుపై నిరసన!

నవయువ సమాఖ్య, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) సంయుక్తంగా టౌన్ బస్సుల ఛార్జీల పెంపును నిరసిస్తూ 3 తేది కలక్టరేట్ వద్ద ధర్నా చేశాయి. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి సమాఖ్య కార్యదర్శి వివి రమణయ్య మాట్లాడుతూ నీటిపన్ను, కూటి మీద పన్ను, నేటి మీద పన్ను, పన్నుల మీద పన్నులు విధిస్తూ చంద్రబాబు ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడు తున్నాను. పెంచిన టౌన్ బస్సు ఛార్జీల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడింది. పిల్లలు చదువుకొనేందుకు పాఠశాల, కళాశాలలకు వెళ్లేందుకు పెరిగిన ఛార్జీలు ప్రతిబంధకంగా మారాయన్నారు. తమ నిరసనను వినతి పత్రంను కలెక్టర్‌కు సమర్పించిన కార్యకర్తలు గాంధి బొమ్మ వద్ద అరగంట సేపు రాస్తారోకోను చేశారు. ఈ కార్యక్రమానికి స్త్రీ విముక్తి నాయకురాలు లక్ష్మి, పిడిఎస్ నాయకుడు, బి. పెంచలయ్య నేతృత్వం వహించారు.

జన్మభూమిలో నెల్లూరు జిల్లాకు రాష్ట్రానికే ఆదర్శంగా గుర్తింపు!

జన్మభూమి కార్యక్రమాలు అమలు చేయడంలో నెల్లూరు జిల్లా ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిల్చిందని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి పరసా రత్నం చెప్పారు. 4 తేది నెల్లూరు ఉడ్‌హౌస్ సంఘంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో జన్మభూమి కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, 57 కోట్ల రూపాయల పనులకు అంచనాలు పంపగా, 24 కోట్ల రూపాయల పనులు మంజూరైనాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 12 కోట్ల రూపాయల చెల్లింపులు జన్మభూమి పనులకు జరిగాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ కాలుష్యాన్ని [illegible]రించేందుకు, రాష్ట్రాన్ని పచ్చదనంతో [illegible]పేందుకు కోట్లాది మొక్కలను మారు, వాల్గవ విడతల్లో జరిగే జన్మభూమి [illegible]ర్యక్రమంలో నాట నున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సహకరిస్తే జన్మభూమి కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పనులు నెల్లూరులో చేయిస్తా మన్నారు. తెలుగు దేశం నాయకులు వి అనంద రెడ్డి, శ్రీధర కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాహిత్యంలో జగన్మోహని అవతారం శ్రీనాథుడు!

పరమాన సమాజం యాజమాన్యాన శ్రీనాథ జయంతి సభ 2 తేది టౌన్‌హాల్‌లో డాక్టర్ కరిమద్దెల నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. వక్త ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ ఎస్వి రామారావు, శ్రీనాథుని బహుముఖీనమైన సాహిత్య, వ్యక్తిత్వాలను చక్కగా వివరించారు. సహృదయులైన విమర్శకుల కావ్యానుశీలనం వల్లే, ఏ కావ్యమైనా ప్రకాశమాన మవుతుంది. మల్లినాథ సూరి కాళిదాసుపై విమర్శ వ్రాయకపోతే

నెల్లూరుసంగతులు

ఆ మహాకవి కృతులలోని స్వారస్యం చక్కగా తెలిసేది కాదు. విమర్శకుల వల్లనే శ్రీనాథ కవి సత్తా బయట పడింది. ప్రాచీన కవుల్లో దగ్గుపల్లి దుగ్గన, వీరభద్రుడు, మొల్ల, భట్టుమూర్తి, రఘునాథ భూపాలుడు, శ్రీనాథుని భాషా ప్రౌఢిమ కవి సరసత్వర రసజ్ఞతలను శయ్యా సౌభాగ్యాలను, వర్ణనా వైచిత్రిని బ్రహ్మాండంగా వర్ణించినట్లు చెప్పారు. ఆధునిక కవుల్లో విశ్వనాథ సత్యనారాయణ, మధునా పంతుల సత్యనారాయణ, చల్ల నరసింహా రావు, కవి, చరిత్ర కారులైన గురజాడ శ్రీరామమూర్తి, కందుకూరి వీరేశలింగం, పింగళి లక్ష్మీకాంతం, ఆరుద్ర, శ్రీనాథుని సమగ్ర వ్యక్తిత్వ కవిత్వ స్వరూపాలను వివరించి చెప్పారు. ఆంధ్ర సాహిత్యంలో జగన్మోహనీ అవతారం శ్రీనాథుడు. ఆయన మాయకు బద్ధులుకాని వారులేరని గుంటూరు శేషేంద్ర శర్మ మాటలను ఉటంకిస్తూ ఉపన్యాసం ముగించి నప్పుడు సభలో చప్పట్లు మార్మోగాయి. శ్రీనాథ జయంత్యోత్సవ పూర్వాపరాలను అగస్త్యరెడ్డి వెంకురెడ్డి వివరించగా, సమాజం కార్యదర్శి పొన్నాల రామసుబ్బా రెడ్డి వందన సమర్పణ చేశారు.

నిస్వార్థపరులను నాయకులను చేయాలి!

నెల్లూరులోని గాయత్రి సేవా సమాజం ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి అవార్డు అందుకొన్న ధూర్జటి రాధాకృష్ణ మూర్తిని 6 తేది టౌన్‌హాల్‌లో సన్మానించింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యోతిష, వాస్తు పండితులు సురభి రామయ్య మాట్లాడుతూ విద్యాధికులు, నిస్వార్థ పరులైనవారినే ఎన్నికల్లో గెలిపించాలి; అప్పుడు గాని దేశ పరిపాలన చక్కబడ దన్నారు. సమాజం అధ్యక్షులు టివిఎన్ అప్పేశ్వర శాస్త్రి తన అధ్యక్షోపన్యాసంలో అన్ని దానాల్లో అన్నదానం గొప్పది. ధర్మబద్ధంగా ఆ అన్నాన్ని సంపాదించు కొనేందుకు విద్య అవసర మన్నారు. అవార్డు గ్రహీతను అప్పేశ్వర శాస్త్రి దుశ్శాలువాతో సన్మానించారు

కొరవ 11 పేజీలో

మొలగొలుకులు, కవి తిలకులు నెల్లూరు ఘనతలు!

మొలగొలుకులు, కవి తిలకులు నెల్లూరు ప్రత్యేకత; మరుపూరు వారు తెలుగు తనానికి ప్రతీక అని ప్రముఖ కవి డాక్టర్ ఉండేల మాలకొండా రెడ్డి అన్నారు. 3 తేది టౌన్‌హాల్ వర్ధమాన సమాజం మరుపూరు కోదండ రామిరెడ్డి ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన 'మరుపూరు' 95వ జయంతి సభలో మాట్లాడారు. కోదండ రామిరెడ్డి నెల్లూరు మండలికాలకు ప్రశస్తి చేకూర్చారు. గద్యం వ్రాసినా అది పద్యం వలె హృద్యంగా వ్రాసే నేర్పు ఆయన సొత్తన్నారు. మంజీర గాథ, కర్ణుడు రచనలు చదువు తుంటే మనసు పులకిస్తుంది. ఆంధ్ర దేశానికి గర్వకారణమైన కవి; పరిపూర్ణ జీవితం గడపి దివికెగిన రసిక రాజని ప్రసంశించారు. మరుపూరును గూర్చి తాను వ్రాసిన పద్యాలను ఉండేల శ్రావ్యంగా సభలో చదివి వినిపించారు.

మరుపూరు జయంతి

అధ్యక్షత వహించిన పివి రమణారెడ్డి మాట్లాడుతూ సాహిత్య రంగంలో మరుపూరు వారి బహుముఖ ప్రజ్ఞను, అనువాద నైపుణ్యాన్ని వివరించారు. సాహితీవేత్త అగస్త్యరెడ్డి వెంకురెడ్డి సభను స్వాగతించి, చివరన కృతజ్ఞతలు తెలియజేశారు.

పోలేరమ్మ శపిస్తుంది జాగ్రత్త!

వెంకటగిరి పోలేరమ్మ దేవస్థానం ఆదాయం నానాటికీ తీసికట్టు నాగంబొట్లు అన్న సామెత చందాన దిగజారి పోతూంది. గతంలో ఈ ఆలయ పూజారులు వెంకటగిరి రాజాలు చూసేవారు. కొంపలు మునిగిపోతున్నట్లు తొందరపడిదేవాదాయశాఖ ఈ ఆలయాన్ని స్వాధీనం చేసుకొన్నది. అప్పుడేమో తగినంత ఆదాయం రాకపోయేసరికి అధికారులు నసుగుతున్నారు. సంవత్సరం మొత్తం మీద ఆలయానికి 50 వేలకు మించి ఆదాయం రావడం లేదని అధికారులు చెప్తున్నారు. గత ఏడాది జాతర సమయంలో హుండీ ద్వారా 42,931 రూపాయలొస్తే, ఈ యేడాది ఆ ఆదాయం 36,843కు కుదించుక పోయిందట. ఆలయ ఆదాయంలోనే పూజారి జీతం, రోజువారీ పూజలు, జాతర సమయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి రావడంతో తమకు తలకు మించిన భారమవుతున్నదని అధికారులు బాధపడుతున్నారు. కాని మాన్యాల మీద వచ్చే రాబడిని మర్చిపోయి, హుండీ ఆదాయాన్ని మాత్రమే దేవస్థానం ఆదాయంగా చూపించడాన్ని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ కుంటి సాకుతో దేవస్థాన నిర్వహణ సరిగ్గా నిర్వహించకపోతే అటు పోలేరమ్మ కన్నెర్ర; ఇటు ప్రజల ఆగ్రహం చవి చూడాల్సి వస్తుంది. దేవాదాయ శాఖాధికారులు.

జర్నలిస్ట్ కుటుంబానికి సహాయం

రోడ్డు ప్రమాదంలో మరణించిన దొరవారిసత్రం వార్త దినపత్రిక విలేఖరిభవానీ ప్రసాద్ కుటుంబానికి సాంకేతిక విద్యాశాఖ మంత్రి పరసారత్నం ఇంటి స్థలం పట్టాఇచ్చారు. సూళ్లూరుపేట మండలం మన్నారు పోలూరు గ్రామంలో జరిగిన

జిల్లావార్తలు

జన్మభూమి కార్యక్రమంలో భవానీ ప్రసాద్ తండ్రికి ఈ పట్టా అందజేశారు. ఇంటి టెస్‌మెంట్ వరకు తాను నిర్మించి ఇస్తానని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వేనాటి మునిరెడ్డి ప్రకటించారు. మంత్రి రత్నం చొరవ తీసుకొని విలేఖరి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయం అందేలాచేశారు. జిల్లా కలెక్టర్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఏవేలు, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులు ఇచ్చిన రు3,600లు, రాష్ట్ర యూనియన్ తరపున 2 వేల రూపాయలు ఈ జర్నలిస్ట్ కుటుంబానికి అందింది.

దారిదోపిడి

గూడూరు మండలం పాలిచెర్లరాజా పాళెం రోడ్డు జంక్షన్ వద్ద 5 తేది ఒక దారిదోపిడీ జరిగింది. వెంటేరు గ్రామానికి స్కూటర్‌పై వెళ్తున్న నారాయణ, తిరుపాలయ్య అనే ఇద్దరు వ్యక్తులను కొందరు దుండగులు రోడ్డు మధ్యలో నిలేసి కత్తులు చూపి, కాళ్లూ చేతులు కట్టి పడేసి మూడు సవర్ల బంగారు గొలుసు, రెండు చేతి గడియారాలు, 2,500 రూపాయల నగదు దోచుకెళ్లారు. ఇదే జంక్షన్‌లో గతంలో నాలుగు దోపిడీలు జరిగాయి. పోలీసులు శ్రద్ధ వహించి విచారణ చేస్తే దొంగలు దొరకడం పెద్ద పనికాదు.

8 లక్షల మద్యం దగ్ధం

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 59 కేసులకు సంబంధించిన అక్రమ మద్యం నిల్వలను 5 తేది అధికారులు దగ్ధం చేశారు. తిలక్ నగర్‌లోని రైల్వే ఖాళీ స్థలంలో 8.24 లక్షలు విలువచేసే 5,122 బాటిళ్ల మద్యానికి అధికారులు దగ్గరుండి నిప్పుపెట్టారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీఓ బి. రామారావు, ఎక్సైజ్ ఐఎస్. వెంకటస్వామి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మోహన్‌లాల్, గూడూరు డిఎస్పీ రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.



జన్మభూమిలో భాగమైన వైద్య శిబిరాన్ని ములుముడి గ్రామంలో, ఆరస్మిక తనిఖీ చేస్తున్న కలెక్టర్ డాక్టర్ సాంబశివరావు.

నష్టం పార్టీకి కాదు– పాపకన్ను సోదరులకే!

రాపూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ గట్టి పట్టున్న పార్టీ అని, ఒకరిద్దరు నాయకులు తొలగిపోతే జరిగే ముప్పేమీ లేదని, పిసిసి ప్రచార కార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. పోతెగుంట గ్రామసర్పంచ్ కట్టా గోపాలరెడ్డి ఇంట్లో రామనారాయణరెడ్డి 5 తేది విలేఖరులతో మాట్లాడారు. పాపకన్ను సోదరులు తెలుగుదేశంలో ప్రవేశించడం వల్ల కాంగ్రెస్ పార్టీ నష్టపోదు. పార్టీ వల్ల ఎన్నో పదవులు పొందిన పాపకన్ను సోదరులే ఈ తప్పటడుగుతో నష్టపోతున్నా రన్నారాయన. తానెప్పుడూ పాపకన్ను సోదరుల మీద ఎటువంటి వత్తిడి తేకపోయినా, పార్టీని విడిపోయే సమయంలో 'ఆనం కుళ్లు రాజకీయాల వల్లే' ఫిరాయింపు చేయాల్సి వచ్చిందని ఆరోపించడం తన మనసును బాధపెట్టిందన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు కె. వెంకట సుబ్బరాజు, డి. శంకర్‌బాబు, ఎన్. రాంగోపాల్‌రెడ్డి, కె. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివరావు 4 తేది గూడూరు డివిజన్‌లోని పలు గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించి జన్మభూమి కార్యక్రమంలో జరుగుతున్న పనుల తీరు పరిశీలించారు. బాలాయపల్లి మండలంలోని వెంగమాంబపురం కయ్యూరు గ్రామాల్లో చేస్తున్న చెరువు మరమ్మత్తు పనులను స్వయంగా చూశారు. వెంగమాంబ పురంలో జరుగుతున్న వైద్య శిబిరానికి వెళ్లి డాక్టర్లు సరిగ్గా పరీక్షిస్తున్నారా ఆ గ్రామస్తులను వాకబు చేశా ప్రజలిస్తున్న అర్జీలకు రసీదు లివ్వమని బాలాయపల్లి ఎమ్మార్వోను ఆదేశించారు. చెన్నూరుకు వెళ్లి, అక్కడ జరుగుతున్న పాఠశాల నిర్మాణపు పనుల్లో నాణ్యతను స్వయంగా చూశారు.

అల్లూరు డిగ్రి కాలేజి భవనాలకు శంకుస్థాపన

అల్లూరులో రామకృష్ణా డిగ్రి కళాశాల భవనాలకు 12 తేది శంకుస్థాపన జరగబోతూంది. మాజీ రాజ్యసభ సభ్యుడు పి. బాబుల్‌రెడ్డి శంకుస్థాపిస్తారు. ఐదు శాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎస్వీ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ జయరామిరెడ్డి, ఎమ్మెల్యే జక్కా వెంకయ్య, ఇక్కడి హైస్కూల్‌లోనే చదువుకొని పైస్థాయికి ఎదిగిన డాక్టర్ ఉండేల మాలకొండారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అల్లూరుకు డిగ్రి కాలేజి ఎప్పుడో వచ్చేది. ఉత్తర దక్షిణ ధ్రువాలైన మామ అల్లంపాటి సీతారామిరెడ్డి, అల్లుడు కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డిల మధ్య స్పర్ధలే కాలేజి అనుమతికి ఇన్నాళ్లు అడ్డంకిగా ఉండినాయి.

పదిరోజుల్లో ముంగమూరు కాల్వకు నీళ్లు!

జన్మభూమి పథకంలో 66 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన దగదర్తి - ముంగమూరు ఛానల్ పునరుద్ధరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 800 మీటర్ల డిప్‌కట్ వద్ద పూడిక తీసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివరావు 3 తేది పరిశీలించారు. మరో 10 రోజుల్లో కాల్వకు నీరు విడుదల చేయాలని తల్లపోస్తునట్లు చెప్పారు. ఈ కాల్వకు మరమ్మత్తులను చేపట్టడం వల్ల 19 చెరువుల ద్వారా 7,247 ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది. ఈ కార్యక్రమంలో అల్లూరు ఎమ్మెల్యే జక్కా వెంకయ్య, నీటి పారుదల శాఖాధికారులు రామ్మోహనరావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో 3 కోట్లతో జన్మభూమి పనులు!

సర్వేపల్లి నియోజకవర్గంలో జన్మభూమి పథకంలో పనులు చేపట్టేందుకు 3 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఐదు శాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 7 తేది తోటపల్లిగూడూరు మండలం కోవెరపాళెంలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి మాట్లాడారు. ఈ నిధులలో రెండు కోట్ల రూపాయల పనులు ఇప్పటికే జరిగాయని, కోటి రూపాయలు బిల్లులు చెల్లించారని వివరించారు. పెన్నా డెల్టా క్రింద ఉన్న డ్రైన్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి 18 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేశారని; రెండేళ్లలో ఈ మరమ్మత్తు పనులు పూర్తవుతాయని చెప్పారు. రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖామంత్రి డాక్టర్ పరసారత్నం, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మండలాధ్యక్షురాలు శ్రీమతి నిర్మలమ్మ తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

బిజెపి అధ్యక్షుడిగా మళ్లీ సురేష్‌రెడ్డి!

నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షుడిగా సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిజెపి యువమోర్చా అధ్యక్షుడిగా మిడతల రమేష్ తిరిగి ఎన్నికయ్యారు.

ప్రారంభం 11.10.97

డాక్టర్ A.V. సుధాకరరావు

M.D.D.T.C.D., M.C.A.I.

ఊపిరితిత్తుల వైద్యనిపుణులు

ముహూర్తం 12.30 & 2.40 AM

మారుతీ సర్వీస్ కాంపౌండు, మూడువాళ్ల ప్రక్కన, పొగతోట, నెల్లూరు, ఫోన్: 327876

డాక్టర్ A.V. సుధాకరరావు క్లినిక్‌ను పొగతోట నుండి నూతన స్వంత భవనంలోకి 11.10.1997 తేది నుండి మార్చబడుచున్నది.

ఈ శుభసందర్భంలో సహ డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ఆహ్వానం.

నెల్లూరు వుబుసుపోకుల విశ్వరూపం

జిపఛైర్మన్ బ్రతికి బయటపడింది!

నెల్లూరు జిప ఛైర్మన్ డాక్టర్ ఎం. నాగభూషణమ్మ అవిశ్వాస గండం నుంచి గట్టెక్కింది. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తలక్రిందులుగా తపస్సు చేసినా అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిపించడం అలవికాలేదు. హైకోర్టు స్టే ఒక అడ్డంకి అయితే - విప్ చట్టం ప్రకారం ఫిరాయించిన కాంగ్రెస్ సభ్యులు తీర్మానానికి అనుకూలంగా ఓటేస్తే - ఓటు చెల్లదు, సభ్యత్వమూ పోతుందని ఎలక్షన్ కమిషన్ వివరణ ఇవ్వడంతో నాగభూషణమ్మను దించే ప్రయత్నం విరమించుకున్నాడు మంత్రి. పదిహేను లక్షల మేరకు ఖర్చుపెట్టి సభ్యుల క్యాంప్ నిర్వహించడంతో పాటు, ఒక కాంగ్రెస్ సభ్యుడ్ని కొనుగోలుచేశాడు; ఇద్దరిని వారి వారి నేతల ద్వారా రాబట్టుకున్నాడు. మొత్తం శ్రమ, ఖర్చు, బూడిదలో పోసిన పన్నీరైంది. క్యాంప్ పేరుతో జిప సభ్యులు గోవా బీచ్‌లో నగ్న సుందరీమణులను చూసిన రక్తి; షిర్డిలో సాయిని సందర్శించుకున్న భక్తి పొందగల్గారు.

నాగభూషణమ్మకు ఇప్పట్లో ఢోకాలేదు. కాంగ్రెస్ సభ్యులూ ఆమెతో విసిగిపోయి, దించేద్దామను కొనేవరకు ఆమె పదవి పదిలం. తలోగా ప్రభుత్వం అవినీతి ఆరోపణలపైన సస్పెండ్ చేస్తే చెప్పలేము.

చంద్రమోహన్ అక్కసు

జిప ఛైర్మన్‌ను దించడానికి తాను పడిన కష్టాన్ని వృధా చేశాడన్న బాధతో నేదురుమల్లి జనార్దనరెడ్డి మీద తన అక్కసునంతా కక్కాడు మంత్రి చంద్రమోహన్‌రెడ్డి. నెల్లూరులో జరిపే స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలకు జనార్దనరెడ్డి ధనవంతుల నుంచి, పారిశ్రామిక వేత్తల నుంచి కోట్ల రూపాయలు విధులు దండుతున్నారని ఆరోపించారాయన. అధికారంలో వుండి తాను అడిగితే పారిశ్రామికవేత్తలు రబ్బు సంచులందిస్తారు కాని - పదవులు లేని జనార్దనరెడ్డికి ఎవరిస్తారు? ఎందుకిస్తారు? అదీగాక నెల్లూరు సభలకు కోట్లు ఎందుకు? ఏదో ఒకటి తిట్టి కడుపు పుబ్బరం తీర్చుకోవాలనే తపన పాపం మంత్రిది! రాజకీయ యుద్ధంలో ఓడిపోయిన వారికి ఆమాత్రం కోపం వుండడంలో ఆశ్చర్యమేమీ లేదు.

సోమశిలకు నీళ్లు

సోమశిల రిజర్వాయర్‌లో 34 టిఎంసిల నీళ్లు వున్నాయిప్పుడు. నెల్లూరులో చినుకు వాన పడకపోయినా - కడపలో కుంభ వృష్టి కురవడంతో రిజర్వాయర్ నిండిపోయింది. సోమశిల పూర్తి సామర్థ్యం 37 టిఎంసిలు. ఒక చిన్న వాన పడినా ఆ కొరవ పూర్తవుతుంది. వచ్చే ఏడు జూన్ వరకు నెల్లూరు, కోవూరు డెల్టాలకు నీళ్ల కరువే వుండదు - దీని వల్ల.

కలెక్టర్ బదిలీలోను మంత్రికి పరాజయం

చంద్రమోహన్ రెడ్డికి బొత్తిగా ఫైం బాగోలేదు- నాగభూషణమ్మ బోలికివెళ్లి పరువు పోతే, కలెక్టర్ బదిలీ విషయంలో తొందరపడి తలబొప్పి కట్టింది. మంత్రి ఎంత ఆరాటపడినా ముఖ్యమంత్రి కలెక్టరు బదిలి ఉత్తర్వులు జారీ చేయలేదు. ఇప్పుడు రెండందాల సంకటం - బదిలీ చేయించేస్తున్నానని ప్రచారం జరగడం వల్ల అది ఫెయిలైన దిగులు ఒకటైతే; తాను వద్దన్న కలెక్టర్ చేతనే తన పనులు చేయించుకోవలసి రావడం ఇంకా పెద్ద అవమానం. చంద్రమోహన్ రెడ్డిగారూ ఎవరైనా జ్యోతిష్యులకు చేయి చూపించుకోండి - గ్రహాలేవైనా తారు మారుగా నడుస్తున్నయేమో!

జన్మభూమి లక్ష్యం నెరవేరలేదు

జన్మభూమి కార్యక్రమాలు అమలు జరపడం అధికారులకు పెద్ద తల నొప్పి అయిపోయింది. ఈ నెల 1 తేది నుంచి 7 తేది వరకు జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో వైద్య శిబిరాలు, మొక్కలు నాటడం లక్ష్యంగా



శ్రీనాథ జయంతి సభలో ప్రొఫెసర్ ఎస్వీ రామారావును సన్మానిస్తున్న డాక్టర్ సుమతి నరేంద్ర. ఎడమనుండి కుడికి నిల్చున్నవారు హరగోపాల్‌రెడ్డి, నరేంద్రనాథరెడ్డి, కె. నరసింహారెడ్డి, సురేంద్రనాథరెడ్డి, పొన్నాల రామసుబ్బారెడ్డి.

పెట్టుకొన్నారు. కోటి మొక్కలు నాటుతామని ప్రకటించిన అధికారులు 20 లక్షల మొక్కలు కూడా పంపిణీ చేయలేక పోయారు. అదేమంటే వర్షాలు పడ్డాక అనుకొన్న లక్ష్యం నెరవేరుస్తారట. ఈ విడత జన్మభూమిలో ఆర్థిక వనరులకు సంబంధించిన పనులు మంజూరు చేయలేదు. గత కార్యక్రమాల్లో మంజూరు చేసిన పనులు పూర్తి కాకపోవడంలో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అధికారులు చెబుతున్నారు. కలెక్టర్ పూర్వాశ్రమంలో పశువుల డాక్టర్ కావడంతో, జిల్లాలో పశువైద్య శిబిరాలు మాత్రం బాగా జరిగాయి.

ఢిల్లీలో వుంటున్న నెల్లూరు డాక్టర్ ప్రతిభ

ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మెడిసన్ డిపార్టుమెంటులో సీనియర్

కొరవ 7 పేజీలో

HOUSE PLOTS FOR SALE

(1) ఒక్కెమిట్ట ఎక్స్‌టెన్షన్‌లోని లెక్చరర్స్ కాలనీలో దక్షిణం (33') పడమట (60') రోడ్లు కల, పాపులు నిర్మించుటకు అనువైన 36 అంకణముల స్థలం. (2) బాలాజీనగర్‌లో కొత్తగౌడ హాస్టలు సమీపంలో మూడువైపుల కాంపౌండు, మంచి ఇరుగుపొరుగుతో, పడమట రోడ్డు, 33 1/3 అంకణాల (60'x40') స్థలం అమ్మబడును. వివరాలకు

డాక్టర్ సి.వి. రామచంద్రరావు
రిటైర్డ్ విఆర్‌కాలేజి లెక్చరర్, 24-2486 ఒక్కెమిట్ట, నెల్లూరు - 3. ఫోన్: 320308

పశువుల మందులు
అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును.
వివేకా మెడికల్స్
16/1295/3, పొగతోట, నెల్లూరు, ఫోన్: 27691

అడ్రసు మార్చబడినది
డా.సి. విజయసారధి
M.S. (Ortho), MAMS (Aus), AFIC (USA)
ఎముకలు, కీళ్లు, నరముల స్పెషలిస్టు
16/1196, కస్తూరిదేవి నగర్, పొగతోట, నెల్లూరు.
ఫోన్: (C) 321054
డా.సి. విజయసారథి క్లినిక్‌ను 11.10.97 తేది నుండి రాఘవసినీ కాంప్లెక్స్ ప్రక్కన నుంచి పొగతోటలోని డాక్టర్ రవికుమార్ చిన్నపిల్లల ఆసుపత్రి ప్రక్కకు మార్చబడినది గమనించ్రార్థన.
Shanti Ads

MEDINOVA
Health Card
For a mere Rs.200/- avail 50% discount on Rs.10,000/- worth of diagnostic tests.
Now, Medinova once again offers you the unmatched scheme to cost-effective health care - Medinova Health Card.
For a mere Rs.200/- you are entitled to a whopping 50% discount on diagnostic tests for one year subject to a ceiling of Rs.10,000/-.

FAMILY SCHEME	
For 2 members*	Rs.350/-
For 3 members*	Rs.525/-
For 4 members*	Rs.700/-

* From the same family
Medinova Health Card - Your Health Guard
For new enrolments & renewals, contact :
Medinova
Diagnostic Services Limited
ISO 9002
Somajiguda, Hyderabad, Ph : 3311122 / 3311133 • Kukatpally, Hyderabad, Ph 886800 • Kakatiyanagar, Hyderabad, Ph : 3513592 • Hospet, Ph : 58170 • Nallakunta, Ph 227487 • Ongole, Ph : 23767 • Anantapur, Ph : 21158 • Siliguri, Ph : 530683 • Warangal, Ph 77686 • Sangareddy, Ph : 780617 • Karimnagar, Ph : 42734 • Mancherial, Ph : 52821 • Srikakulam, Ph : 22722 • Vishakapatnam, Ph : 555877 • Khammam, Ph : 24100 • Nandyal, Ph : 55025 / 55125 • Produtur, Ph : 41077 • Secunderabad, Ph : 815616 • Jaya Nagar, Bangalore, Ph : 5253197 • Pune, Ph : 650635
WIDE REACH : 060/97-98
SCHEME CLOSES ON 16/10/97

చందన నవరాత్రి వస్త్ర మహోత్సవాలలో ప్రత్యేక ఆకర్షణ
నవరాత్రి మహోత్సవాల సందర్భముగా అన్నిరకాల వస్త్రాలపై చందనవారి గొప్ప తగ్గింపు ధరలు.
ఈ మహోత్సవంలో పాల్గొని ఎన్నో రకాల వస్త్రముల నాణ్యతను, ధరలను స్వయంగా తిలకించండి.
చందన శారీ మందిర్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూం
పినాకిని సూపర్ మార్కెట్ - G.T. రోడ్
నెల్లూరు

సణుగుడు

4 వ పేజీ కొరవ

పట్టుకపోయిన తబ్బు వరకి అవినీతా?

నోబుల్ బహుమతికి అన్ని విధాలా అర్హుడై కూడా భారతీయుడై నందువల్ల ఆ అదృష్టానికి నోచుకోని మహామేధావి సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య ప్రభుత్వ సర్వీసులో వున్నప్పుడు నైట్ క్యాంప్‌లకు తనతోటి రెండు లాంతరులు తీసుకవెళ్లేవాడట. ఫైళ్లు చూసినంత సేపు ప్రభుత్వ లాంతరు వాడేవాడు; ఆతర్వాత నిద్రపోయే ముందు పుస్తకాలు చదువుకోవడానికి తన స్వంత లాంతరు వెలిగించుకొనే వాడు. అప్పట్లో కరెంట్ దీపాలు వుండేవి కావు. అర్ధరాత్రి పూట, అడవి మధ్య, గుడారంలో పంటరిగా పుస్తకం చదువుకోవడ మనే తన స్వంత పని చేసుకోవడానికి ప్రభుత్వ లాంతరు నుంచి వచ్చే వెల్తురును వాడడాన్ని ఆయన మనసు అంగీకరించేది కాదు. అదీ నీతి అంటే.

మాజీ ప్రధాని గుల్జారీలాల్ నంద ఇంకా బ్రతికే వున్నాడు. ఒక చిన్న గదిలో, నూరేళ్లు నిండిన ముదిమి వయస్సులో, నిరాడంబరంగా, నిర్లిప్తంగా బ్రతుకుతున్నాడు. మాజీ ప్రధానిగా తనకు ఇల్లు కేటాయిస్తే తీసుకోలేదు; పెన్షన్ వద్దన్నాడు; తాను బాడుగకు వుండే ఇంటి నుంచి, ఆ యజమాని తనను, తన సామాన్లను వీధిలోకి విసిరేస్తే - పోలీసు సహాయం తీసుకోవడానికి నిరాకరించి, మౌనంగా రిక్షా ఎక్కి తన కూతురు ఇంటికి వెళ్లిపోయాడు. అదీ నీతి అంటే.

బీహార్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కర్పూరి ఠాకూర్ - సాయంత్రం సెక్రటేరియేట్‌లో పని పూర్తి కాగానే సైకిలెక్కి, తన అన్న ఇంటికి వెళ్లేవాడు. ప్రభుత్వ కారు స్వంత పనికి వాడడానికి ఇష్టపడే వాడుకాడాయన. ఇంటికి వెళ్లడం కూడా స్వంత పని క్రింద భావించేవాడు. ఆ ఇల్లు వుండేది - ఒక చప్రాసీల కాలనీలో; తన అన్న సెక్రటేరియట్‌లో నాలుగవ తరగతి నౌకరు; తాను ముఖ్యమంత్రి! కాని ఆ తేడా ఆయన వ్యక్తిగత జీవితంలో కన్పడేది కాదు. ముఖ్యమంత్రిగా వున్నప్పుడూ తన జీవనానికి తమ కులవృత్తి ప్రకారం వీధిలో గడ్డం గొరిగి సంపాదించుకొనే వాడు. అదీ నీతి అంటే!

రాజకీయాలలోకి వచ్చేసరికి ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు బ్యాంక్ బాలన్స్ 3లక్షలా 50 వేలు; న్యాయవాదిగా ఆయన రెండు చేతులా సంపాదించే వాడు. దక్షిణ భారత దేశంలో ఆనాటికి ఆయనే ఖరీదైన వకీలు. జీవనం - జమిందారీ స్థాయిలో వుండేది. మద్రాసులో ఆయన కుండిన ఇంటి విలువ అప్పట్లోనే 10 లక్షలు. అది పెద్ద ప్యాలెస్ వలె వుండేది. ఇప్పటి విలువతో వాటి రెండింటినీ లెక్కకడితే 10 కోట్లకు పై మాటే. ఆ తర్వాత రాజకీయాలలో చేరాడు; ముఖ్యమంత్రి అయ్యాడు; కాని చివరి దశలో తిండికి కూడా లేదు; తెలిసిన వారి ఇంటికి వెళ్లి అన్నం పెట్టమని దబాయించి అడిగి తినేవాడు. తన పిల్లలకూ పైసా మిగల్చ లేదు. తన కంటూ ఏదీ వుంచుకోలేదు. అదీ నీతి అంటే!

అంతే తప్ప చంద్రబాబులు, మోహన్ బాబులు, పివి. నరసింహారావులు చెప్పేవి నీతి పాఠాలు కావు. అవినీతి నిర్మూలన గురించి మాట్లాడడానికి వారికి సిగ్గు లేకపోతే పోయింది, వాటిని వినడానికి మనకు బుద్ధి వుండనక్కర లేదా?

జన్మభూమిలో నెల్లూరు జిల్లాకు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చిందట; పత్రికల్లో చదివాను. అదే నిజమైతే - ఆ క్రెడిట్ కలెక్టర్ సాంబశివరావు గారి ఖాతాలో పడాలి. కష్టమంతా ఆయనదే! నిధులు తేవడంలో మంత్రుల పలుకుబడి వుండి వుండవచ్చు. కాని పనిచేయించడంలో కాయకష్టం చేసింది కలెక్టర్ మాత్రమే.

శంకరన్ హయాం నుంచి నెల్లూరుకు వచ్చే ప్రతి కలెక్టరూ ఏదో ఒక అంశంపై శ్రద్ధ వహించి పనిచేయడం అలవాటై పోయింది. శంకరన్ గారు అడిగిన వారందరికీ లేదనకుండా ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించేవారు. అర్జునరావు గారు సహకార వ్యవసాయ క్షేత్రాలు విస్తృతంగా ప్రారంభించారు. సుజాతరావు ఇళ్లు కట్టించడంలో శ్రద్ధ చూపేవారు. జన్నత్ హుసేన్ గ్రామీణ క్రాంతి పథంలో మోటార్లు గీటార్లు పంచి పెట్టడానికి కృషిచేశారు. కె. రాజు గారి సంగతి చెప్పనే అవసరం లేదు. అక్షరాస్యత, మద్యపాన నిషేధాలకు మూలపురుషుడు ఆయనే! సాంబశివరావు గారు - రాజు మొదలు పెట్టిన కార్యక్రమాలు చిత్త శుద్ధితో పూర్తిచేశారు. ఇప్పటి డాక్టర్ సాంబశివరావు గారు అధిక వ్యవసాయోత్పత్తి తన ప్రధాన కార్యక్రమంగా ఎంచుకున్నారు మొదట - ఈలోగా జన్మభూమి రావడంతో దృష్టి అటుమళ్లింది; అదే ధ్యాసగా మారింది. కేవలం నిధులు, పనులు మంజూరు చేయడంతో సరిపెట్టు కోకుండా - జరిగే పనుల మంచి చెడ్డలను స్వయంగా పర్యవేక్షించడమే సాంబశివరావు గారి ప్రత్యేకత. ఆయన్ను చూస్తే ఈజీ గోయింగ్ అన్పిస్తారు; ఇంతటి పట్టుదల ఎక్కడ దాగి వుండిందో తెలియదు మరి! కావలి, కనుపూరు, దగదర్తి, ముంగమూరు కాలువలు; నెల్లూరులోని సిమెంట్ రోడ్లు సాంబశివరావు గారి కృషిని చాలా సంవత్సరాలపాటు ప్రజలకు గుర్తు చేస్తూనే వుంటాయి. స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కలెక్టర్ గారికి కంగ్రాచ్యులేషన్స్.

నెల్లూరుముచ్చట్లు

6 వ పేజీ కొరవ

రెసిడెంటుగా పనిచేస్తున్న నెల్లూరీయుడు డాక్టర్ అల్లాడి మోహన్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మకమైన వైద్య సంబంధ వ్యాసాలు ప్రచురించే అమెరికాకు చెందిన 'మార్క్విస్ హూ ఈజ్ హూ ఇన్ది వరల్డ్' పుస్తకంలో మోహన్ వ్యాసం ప్రచురణకు ఎంపిక చేశారు. టిబి వ్యాధి పరిశోధనలపై ఈ నెల్లూరు యువడాక్టర్ వ్రాసిన పరిశోధనాత్మక వ్యాసాలకు, ఇంతకు మునుపు మోహన్ లాల్ విగ్ బంగారు పతకం కూడా పొందారు. దేశ రాజధానిలో ఉండి సింహపురి కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప జేస్తున్న డాక్టర్

ఇప్పుడు నిర్మల వక్కపొడి అందిస్తుంది

ఒక్క రూపాయి విలువచేసే రెండు నిర్మల వక్కపొడి పొట్లాలు కొన్నవారు, ఒక ప్యాకెట్ ఉచితంగా అడిగి తీసుకోండి.

Before the Principal Motor Accidents Claims Tribunal, Nellore.

O.P.No: 17/97

Between
J. Venkataramireddi
... Petitioner

Vs

Smt. Paruchuri Nagarathnamma and another
... Respondents

Notice to 1st respondent

Smt Paruchuri Nagarathnamma W/o. Nagaiah Naidu, owner of the Trax Jeep A.P.26B 2025, D.No.17/22, I.C.S.Road, Gudur post and mandal, Nellore District.

Please take notice that inspite of several notices to you by court and post, it became impossible to serve it on you. So take notice that the above claimant filed compensation petition against you and so you have to appear before the above tribunal at 10.00 A.M on 11-2-1998 either in person or through an advocate and file your objections if any. Other wise you will be set exparte and judgement will be given on merits.

C. MALAKONDAIAH
Advocate for the petitioner

బలాది లేహ్యం

వరముల బలహీనత, గుండె దడ ఆయాసము, బ్లడ్ ప్రెషర్ మొదలగు వ్యాధులపై పనిచేయును. వీర్యశక్తి రక్తపుష్టి బలము, ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల పేపీ రూ.50/- మా వద్ద ప్రశస్త ఆయుర్వేద ఔషధములు లభించును.

ఆచార్య ఆయుర్వేద ఫార్మశి
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట,
నెల్లూరు - 524 002.

In the court of Subordinate Judge, Kovur.

E.P. 15/95
N.O.S.17/83

Thota Venkateswarlu
... Petitioner/ DHR

Vs

Thota Thirupathaiah & another
... Respondents/ JDRs

Sale Proclamation

The schedule mentioned property will be auctioned in the above court on 15.10.97 between 10-30 AM to 5 PM. Intending bidders may participate in the sale.

SCHEDULE

Item (1): Nellore District Registation, Atmakur Sub registration Atmakur Mandal, Mahimalur Village property belonging to 1st respondent in his possession and enjoyment.

Patta No.89 S.No. 780. Extent Ac 0.85 or 0.340 HC and bounded on
(E) Thota Venkateswarlu (S) Vaddiboina Pullamma and others land (W) and (N) Irrigation channels.

Value of DHR Rs. 10,000/-
Amina Value Rs. 10,500/-

Item (2) Nellore District Registration Atmakur Subregistration, Atmakur Mandal, Mahimalur Village, land belonging to 1st respondent in his possession and enjoyment

Patta No.608 S.No.734/B. Extent Ac 1.35 or 0.540 HC. land bounded on (E) and (S) Shadda Thirupalu and others lands (W) mahimaluru and other land (N) Thota Venkateswarlu land.

DHR Value Rs.20,000/-
Amin Value Rs. 25,000/-

W. Subrahmanyam
B.A.B.L.,
Advocate



నెల్లూరు జిల్లా గ్రామస్వరాజ్య సంఘం, కందుకూరు

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సందర్భముగా ఖాదీ వస్త్రములపై

30% రిబేటు

2.10.97 నుండి 9.11.97 తేది వరకు ఇవ్వబడును.

పొందూరు, పాలియస్టర్, సిల్కులపై కూడా 30% రిబేటు ఇవ్వబడును.

గమనిక: నెల్లూరు టౌన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వారి అనుమతి పొందిన ఖాదీ గ్రామోద్యోగ భాండారు ఇది ఒక్కటే అని గమనించ ప్రార్థన.

మేనేజరు

ఖాదీ భాండారు

అలంకార్ లాడ్జి ఎదురుగా
కాపువీధి - నెల్లూరు

సబార్డినేటు జడ్జి కోర్టు కావలి

E.A. No. 126/97
E.P. No. 7/96
S.C. No. 59/1994

K. సత్యనారాయణ, కావలి
... డిహెచ్‌ఆర్

Vs.


నల్లమేకల సూరిబాబు,
s/o వీరాస్వామి ... జెడిఆర్

నోటీసు


డిహెచ్‌ఆర్ డిక్రీ బాకీకిగాను మీ జీతము జప్తుకు కోరి ఉన్నందున పై నంబరు ఇ.ఏ.లో కోర్టువారు 14.10.97 తేదిన వాయిదా వేసివున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షము నందు కేసు తీర్మానించ బడును.

సయ్యద్ కలీమ్
అహమద్ రోజ్‌దార్,
బి.కాం.,బి.ఎల్.

యం.డి. బాకీర్ హుసేన్,
బి.కాం.,బి.ఎల్.
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాదులు



స్వాగతం సుస్వాగతం



నెల్లూరు మూలపేట
బ్రాహ్మణవీధిలోని
శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి
జరుగుచున్న నవరాత్రుల బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే ఏకాంతసేవకు (11వ తేది శనివారం) విచ్చేస్తున్న
గా.శ్రీ పి.వి. ప్రసన్నరెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్, బాలాజీ గ్రూప్) మరియు **శ్రీ పూండ్ల పిచ్చిరెడ్డి** (స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్) గార్లకు మా స్వాగతాంజలి.

కల్వం కోటేశ్వర రావు – ధర్మకర్త

మెట్ట పొలము అమ్మబడును

నెల్లూరుకు తూర్పు 20 కిలోమీటర్ల దూరంలో, తారు రోడ్డుకు సమీపంలో 60 ఎకరముల మెట్ట పొలము పండ్ల తోటలకు, చాక తోటలకు అనువైనది. ఫిల్టరు పాయింట్లు కలవు. కరెంటు సౌకర్యము కలదు. అన్ని వేళలా పొలములోకి కార్లు, లారీలు కూడా పోవచ్చును. వివరములకు
(సంప్రదించు వేళలు రాత్రి 9.00 నుండి ఉదయం 7.00 గంటల వరకు)

ఫోన్ నెం. 328784

రాయి-తురాయి

* వెంకురెడ్డికి వున్న ప్రతిభను వెల్లడించడానికి సిగ్గెందుకు?

జమీన్‌రైతు గ్రంథాలయంలో అప్రయత్నంగా చేతికి తగిలింది భగవద్గీతకు శ్రీ అగస్త్యారెడ్డి వెంకురెడ్డి పద్య రూప ఆంధ్రానువాదం – "గీతా సుధాలహరి". ఆ క్షణం వరకు వెంకురెడ్డిని ఉత్తమాభి రుచిగల రసజ్ఞుడుగా, సాహిత్య వేదిగా మాత్రమే ఊహించు కొన్నాను. ఇప్పుడు సాహిత్య స్రష్టగానూ, పద్యవిద్యలో దిట్టగాను, దర్శించిన నాకు కొంచెం తడబాటు, అబ్బురపాటు కలగడం సహజమే.

"అల్పుడెపుడు పలుకు ఆడంబరముగాను – సజ్జనుండు

అగ్ని మిత్ర

పలుకు చల్లగాను" - వెంకురెడ్డి సజ్జనుడు; చల్లగా పలుకుతూనే మెల్లగా జారుకో జూస్తున్నాడు. బిజ్జాసతో అడిగిన ప్రశ్నల శరపరంపరకు ఒకింత సడలి, కొన్ని అముద్రిత పద్యాలను చేతిలో పెట్టి, పొల్లెంతో, నెల్లెంతో తెల్చుకో పొమ్మన్నాడు.

వెంకురెడ్డి కూరిమి దైవం, కార్తికేయుడు; 'షాణ్మాతురా' అనే మకుటంతో ఆయనొకశతకం రాశాడు.

శ్రీమత్పద్మ భవేంద్ర ముఖ్య
సుమనస్సేవ్యాం ఘ్రినాళిక! దు
ష్కామ ధ్వాంత దివాకరా! శ్రితవిప
ల్సంహార! యుద్యద్రిపు
స్తోమా రణ్యకుఠార! భక్తజనతా
దుఃఖాబ్ధి సంతారణా!
సామంజస్య మొసంగ బ్రోవగద!
నిచ్చలొనన్ను పాణ్మాతురా!

ఈ శార్దూల విక్రీడితంలో మొదటి మూడు పాదాలు భగవంతుడి పరంగా ఆయన మహిమాన్విత శక్తిని ప్రశంసించేవి; అందుకే గంభీర సంస్కృత సమాస భూయిష్టమై ఓటో గుణంతో విరాజిల్లు తున్నాయి. నాల్గవ పాదం భక్తుని దైన్యం; ప్రసన్న గుణ సంశోభితం. పద్యవిద్యమర్మజ్ఞుడు మాత్రమే ఇట్లా రాయగలడు.

ఆంగ్ల సాహిత్యంలో ఎలిజీ అనేదొక ప్రక్రియా భేదం; దగ్గరి వాళ్లు దివంగతు లైనప్పుడు దుఃఖోద్విగ్న మనస్కుడైన కవి తన అనుభూతిని కరుణ రసస్ఫోరకంగా ఆవిష్కరిస్తాడు. మన సాహిత్యంలో దీన్నొక ప్రక్రియగా పేర్కొనక పోయినప్పటికీ – వీరభద్రా రెడ్డి స్వర్గస్థుడైనప్పుడు శ్రీనాథుడు చెప్పిన సీసం, రాయల మరణానంతరం పెద్దన పలికిన సీసమూ ఎలిజీలే; ఆధునికులలో శ్రీశ్రీ, విశ్వనాథ, నాయని సుబ్బారావు, రామిరెడ్డి, తిలక్ మేలిమి ఎలిజీలు రాశారు. ఇంగ్లీషులో థామస్ గ్రే రాసిన Elegy written on a country church yard అనే ఎలిజీ ఇచ్చిన స్ఫూర్తితో జాషువా కవి రాసిన 'శ్మశానం' జగత్ప్రసిద్ధం. హరిశ్చంద్ర నాటకం పుణ్యమా అని నేటికీ ఆ పద్యాలు జనబాహుళ్యం నోళ్లలో నాట్యమాడు తున్నాయి కూడ.

ఎలిజీ రాయడం అంత తేలికైన పని కాదు. ఈ ప్రక్రియను చేపట్టి చేతులు కాల్చుకొన్న కవులు కూడా వున్నారు. ఎలిజీకి కరుణ రసం ఊపిరి. వైయక్తికవిషాదానుభూతిని సార్వ జనీనం చెయ్యడానికి అనుభూతి సాంద్రత. అభివ్యక్తిలో తీవ్రత అత్యవసరం. వెంకురెడ్డి రాసిన 'సోదరిస్మృతి' అనే ఎలిజీ అటువంటిదే. ఆరు పద్యాల్లో విషాదాశ్రువుల్ని నింపి చదువరుల గుండెల్ని కదిలిస్తాడు.

పద్మ బాంధవుడే లేని వగటిపోలి
శీతకిరణుండు లేని నిశీథ మటుల
అనుగు చెల్లెల! నీవులేనట్టి కతన
అంధకార ప్రబంధురంబయ్యె
గృహము!

రవిరశ్మి సోకని దినాలను దుర్దినా లంటారు. ముసురు కొన్న మేఘాలు, మూగిన చీకువాలూ కవి హృదయ పరితాపాన్ని వెల్లడి చేస్తున్నాయి.

భగవద్గీత గుప్తమైన యోగశాస్త్రం; సర్వోప నిషత్సార సంహిత, వేదాంతమూ, తత్త్వమూ, కవిత్వమూ – మూడింటి ముప్పేట మౌక్తిక హారం భగవద్గీత. అందువల్లనే ధీమంతులైన పెద్దలు దాన్ని విశ్వసాహిత్యానికే వెలలేని మణిమకుట మంటారు.

వ్యాస మహర్షి దీన్ని అనుష్టుప్ ఛందంలో రాయడం గమనార్హం; సంస్కృతంలో అనుష్టుప్పు, మన దేశిచ్ఛందస్సుల వలె, గేయగుణ విలసితం – పాడుకొనే దానికి అనువుగా ఉండే దన్నమాట. "కౌసల్యా సుప్రజా రామ" అనే శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం – ఆ మాట కొస్తే మన వేమన సుప్రభాతాలన్నీ – అనుష్టుప్ ఛందోవిలాసమానాలే? అటువంటి అనుష్టుప్పునకు తుదుగా బోడుగా మన తెలుగులో తేటగీతిని ఎన్నుకోవడం వెంకురెడ్డి విజ్ఞత – ఛందో మర్మజ్ఞత.

అనువాదం కత్తి మీద సాము; ఏ మాత్రం ఏమరినా అనువాదం మొత్తం పొలమారి పోతుంది. ఉభయ భాషలలో పాండిత్య సౌష్ఠవం తప్పనిసరి. రెండు భాషలలోని జాతీయాలు మజ్జగతం అయి వుండాలి. అనువాద మంతా మూల విధేయంగా సాగాలి. వెంకురెడ్డి ఈ పనిలో లెస్సగా కృతకృత్యు డయ్యాడు. ఆయన తెనుగు సేత తెలుగు పలుకుల పూబోడికి నిస్సంశయంగా కైసేత. మూలానికి ముప్పు ముంచు కొస్తుందను కొన్నప్పుడు వ్యాస భగవానుడు వాడిన సంస్కృత శబ్దాలనే తత్సమాక రించాడు. అనువైన చోట్ల అచ్చ తెనుగు పలుకుల తళుకులను చూపించాడు.

నే హా భిక్రమో నాశో2స్తి
ప్రత్యవాయో నవిద్యతే
స్వల్ప మప్యస్య ధర్మస్య
త్రాయతే మహతో భయాత్!
అనువాదం చూడండి
లేదభిక్రమ నాశంబు, లేదు లేదు
ప్రత్యవాయము, దీన నెవ్వానికేని
అల్పమైన నీ యోగ మనల్పమైన
సంసరణ భీతి మాన్పి రక్షణము
సేయు

అనువాద మంతా సరళ సుందరమైన శైలిలో సాగిపోయింది.

ఎందువల్లనో కాని, వెంకురెడ్డి భగవద్గీతనే ముద్రించి, సృజనాత్మక శక్తిని వెల్లడించే ఖండకృతులను – ముఖ్యంగా 'షాణ్మాతురా' శతకాన్ని పెట్టెలో భద్ర పరచుకొని వున్నాడు.

కవిత్వాన్ని చూసి "అదిగో కవిత్వం" అంటున్నారు కొందరు; లేని గొప్పను తమకు తామే చెప్పుకొని తప్పుట వాయించు కొంటున్నారు; అత్మ న్యూనతా భావానికి అధిక్యతా అవకుంఠనాన్ని తొడిగి స్వయం తప్తిలో సోలి, తూలి పోతున్నారు; ఇలాంటి వాళ్లనే - " బోధమల్పంబు గర్వ మభ్యున్నతంబు" అని శ్రీనాథుడు చెంపలు వాయించినా, యుగాల నుండి ఈ శకారులు తమ వికారాలు మానడం లేదు. కార్కశులను సేవించి తరించే రసజ్ఞ శిఖామణులకు కూడ కొరత లేదు; కప్పురాల్ల తిప్పను కైలాసగిరి అంటే బుద్ధి జ్ఞానమున్న వాడెవ్వడైనా నమ్ముతాడా?

'గాసట బీసటి చదివి' తెల్ల కాగితాలకు సిరాపచ్చబొట్లు పొడిచే 'కా' కవులే మహాకవులుగా మురిసి మైమరచి పోతూంటే – మోసిమండి? శబ్దాధికారం సంపాదించావు. సాహిత్య శాస్త్రాలను అధ్యయనించావు ; పురాణేతి హాసప్రబంధాది గ్రంథాలను పుక్కిట బట్టావు; పద్యాలను కదను తొక్కిస్తున్నావు; పసందైన భావాలను పలికిస్తున్నావు. కొంచక - అముద్రితాలుగా పడి వున్న కైతలను గుదిగుచ్చి, అచ్చులో తీర్చి, ఆంధ్రభారతిని అభిషేకించవయ్యా, వెంకయ రెడ్డి!

సాగర్ బ్రాండ్ బిస్కట్స్
హోల్‌సేల్‌గా లభించును.
***
విజయ వక్కపొడి
ట్రంకురోడ్డు, నెల్లూరు
ఫోన్: 323372

ప్రారంభం
12-10-97

గోకుల్ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల
16/710–ఎ, ఇందిరాభవన్ రోడ్, చిన్ని ఇంటర్నేషనల్ ఎదురుగా,
శంకర అగ్రహారం, నెల్లూరు. ఫోన్ : 323289.

ముహూర్తం:
ఉదయం
10 గం॥ నుండి
11 గం॥ వరకు



హాస్పిటల్ ప్రారంభకులు:
శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు
మాజీ ముఖ్యమంత్రి
డెంటల్ పరికరాల ప్రారంభకులు:
శ్రీ ఆనం వివేకానందరెడ్డి
మున్సిపల్ ఛేర్మన్, నెల్లూరు.

ముఖ్య అతిథులు:
శ్రీమతి పనబాక లక్ష్మి
ఎమ్.పి. - నెల్లూరు
శ్రీ కె.వి. సుబ్బారెడ్డి
Ex. M.L.A. Nellore



గోకుల్ మల్టీస్పెషాలిటీ దంతవైద్యశాలను ప్రారంభిస్తున్న శుభసందర్భమున
సహా డాక్టర్లకు, మిత్రులకు, శ్రేమోభిలాషులకు ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం



డా॥ M.గోకుల్ చంద్రారెడ్డి
M.D.S.
ఓరల్‌సర్జన్,
నోరు మరియు ముఖ శస్త్ర చికిత్స
దంతవైద్య నిపుణులు.

SHANTI ADS

డా॥ Y. రజని, M.D.S.
ఆర్థో డాంటిస్ట్
ఎత్తుపళ్ళు సరిచేయు
దంత వైద్య నిపుణులు.



సెల్యులార్ చీదర నాకువద్దు!

విజయశాంతి

చాలా మంది సినిమా తారలు తమవద్ద దర్జాగా సెల్యూలర్-ఫోన్‌లను ఉంచుకొని వున్నారు. మీరు వుంచుకోలేదేమండీ? అని అడిగితే విజయశాంతి నవ్వుతూ, "మంచి సీన్‌లో నటిస్తున్నప్పుడు ఫోన్ వస్తుంది. లేదా ఇంటి దగ్గర ఆదమరచి నిద్రపోతున్న సమయంలో ఎవరో ఫోన్ చేస్తారు. ఎంత చిదరగా వుంటుంది. అదొక అనవసరమైన ఆడంబరం. సాధారణంగా ఆడంబరాలకు నేను చాలా దూరంగా వుంటాను," అంది.

వితలాచార్య భవంతిలో విచిత్రం

రిజర్వ్ బ్యాంక్ మాజీ జనరల్ మేనేజర్ బెనగల్ రామారావు వద్ద నుంచి 1954లో 'జానపద బ్రహ్మ' దర్శక నిర్మాత బి. వితలాచార్య మద్రాసు పరుశువాకంలో ఒక భవనాన్ని కొన్నారు. ముందు భాగంలో కొన్ని గదులు నిర్మిస్తున్నప్పుడు అక్కడొక మారేడు చెట్టు అడ్డుగా వుందని దాన్ని తొలగించేశారు. అప్పట్నుంచీ ప్రతి రాత్రీ మేళతాళాలతో ఒక మునీశ్వరుడు తన భవనం మీదుగా వెళ్లి అక్కడొక ఆలయం దగ్గర చీకట్లో కలిసిపోతున్నట్లుగా ఆచార్యకు గోచరించేదట. (ఆయన జానపద చిత్రాలలో


కొరవ 11 పేజీలో

దాసరి అరుణ్‌తో గ్రీకువీరుడు

దాసరి నారాయణ రావు దర్శకత్వంలో తయారవుతున్న 'గ్రీకు వీరుడు' చిత్రంలో దాసరి అరుణ్ కుమార్, పూజాబాత్రా, జయంతి, శివపార్వతి, శకుంతల, సత్యనారాయణ, సుధాకర్, విజయ్ కుమార్, వేలు, రామిరెడ్డి, నర్రా వెంకటేశ్వర రావు, చలపతి రావు, మాగుంట సుధాకర్, బాబూ మోహన్, మల్లికార్జున రావు, ఎవిఎస్, అనంత్, అశోక్ కుమార్, జివి ఉత్తేజ్, వేణుమాధవ్, కళ్యాణ్, తిరుపతి దొర, గణేశ్ పాత్రధారులు. కథ, మాటలు పోసాని కృష్ణ మురళి, సంగీతం దేవా.

రత్నం చిత్రంలో సోనాలిబింద్రే

కూపల్ అవే టీనేజ్ బాయ్ హీరో. ముంబాయి తార సొనాలి బింద్రె హీరోయిన్. తెలుగు గాక ఇతర భాషల్లో కూడా ఏకకాలంలో తయారవుతుంది. అన్నారు బుద్ధి వాస్తవ్యులు ఎ.ఎం. రత్నం. ఈయన సమర్పించే 'ప్రేమికుల రోజా' చిత్రంలో సొనాలి బింద్రె, కూపల్‌తో పాటు అనుపమ ఖేర్, గుండమ్మ ప్రభృతులు పరిస్తారు. సంగీతం ఎ.ఆర్. రెహ్మాన్, దర్శకత్వం కదిర్.



భర్త బోనికపూర్, బిడ్డతో చిరు నవ్వులు చిలికిస్తున్న శ్రీదేవి.

స్విమ్ సూట్ భయంతో ఛాన్స్‌మిస్

"ఇండియన్ చిత్రంలో నేను నటించ లేదు. కాని, ఆ చిత్రంలో నేను ఉన్నట్లే" అంది భానుప్రియ. అసలు ఆ చిత్రంలో నేను నటించాలని డైరక్టర్ శంకర్ అడిగారు కూడా కాని, కొన్ని సన్నివేశాలలో నేను స్లిమ్ సూట్ వేసుకోవలసి వస్తుందని చెప్పారు. ఎలా ఒప్పుకుంటాను? సుకన్య వేసిన వేషాన్ని కూడా ముందు నా చేత వేయించాలను కున్నారు. కాని, ముడతలు పడ్డ మొహంతో కనిపించడానికి నేను ఇష్టపడతానా? కాని, మా చిత్రంలో మీరు ఉన్నారు – అన్నారు శంకర్. ఉన్నాను, ఎలాగంటే ఆ చిత్రంలో ఊర్మిళకు డబ్బింగ్ చెప్పింది నేనే. అంతకు ముందు నేనెవరికీ డబ్బింగ్ చెప్పి ఎరుగను. తెలుగులో

భానుప్రియ చేదు అనుభవం

కూడా ఊర్మిళకు డబ్బింగ్ చెప్పింది నేనే. శంకర్ ముందు, నా అభిమాన దర్శకుడు మణిరత్నం. ఆయన 'దళపతి' చిత్రంలో రజనీకాంత్ పక్కన వేషం వేయాలంటే ఎగిరి గంతేసి, వెంటనే ఒప్పుకున్నాను. కాని, తీరా చూస్తే నాది డమ్మీ కేరక్టర్. ఆ వేషం, ఎందుకు వేశానా అని ఇప్పటికీ బాధపడుతుంటాను, అన్నది భానుప్రియ.

చిరంజీవితో అంజనా ప్రొడక్షన్స్ చిత్రం

అంజనా ప్రొడక్షన్స్ చిత్రంలో చిరంజీవి, రంభ, రచన, కోట శ్రీనివాస రావు, శ్రీహరి, నాగేష్, సుధ, అంజలీ దేవి పాత్రధారులు. మాటలు పరుచూరి సోదరులు, సంగీతం మణిశర్మ, దర్శకత్వం జయంత్.

స్వాతిముత్యం కాపీ చిత్రమా ఫారెస్ట్ గంప్?

కమల్ సందేహం

నివిటివల 'ఫారెస్ట్ గంప్' అనే ఆంగ్ల చిత్రం చూశాను, అంటూ కమలహాసన్ "మీరు నమ్ముతారో లేదు... అది అచ్చం 'స్వాతి ముత్యం' చిత్రం లాగుంది. అంత మాత్రం చేత ఆ హాలీవుడ్ కంపెనీ వాళ్లు తెలుగు చిత్రాన్ని చూసి కాపీకొట్టారని అనగలమా? అంచేత, కథలో పోలికలుండొచ్చు. కథనంలో వ్యత్యాసం వున్నప్పుడు ఎవరూ పట్టించుకోరు", అన్నారు.

దేవుడు

కల్మషం లేని వ్యక్తి, ఎవరికీ అపకారం తలపెట్టని వ్యక్తి అందుకే మా హీరో 'దేవుడు' లాంటి మనిషి, అన్నారు రవిరాజా పినిశెట్టి. ఈయన దర్శకత్వం వహించే 'దేవుడు' చిత్రంలో బాలకృష్ణ, రమ్యకృష్ణ, రుచిత ప్రసాద్, సత్యనారాయణ, కోట శ్రీనివాస రావు, అల్లు రామలింగయ్య, ఎ. పుండరీ కాక్షయ్య, మహర్షి, శ్రీహరి, శివాజీ రాజా, నాగేంద్ర ప్రసాద్, అన్నపూర్ణ, రమాప్రభ, వై. విజయ, రాజకుమారి, శ్రీరాజ్, పొట్టి సత్యం పాత్రధారులు. రచన సత్యమూర్తి.

King Among Cements



Priya Cement

A Quality Product of PRIYADARSHINI CEMENT LIMITED

వారఫలాలు

తేది 11.10.1997 నుంచి 17.10.1997 వరకు సింహంలో రాహువు; కన్యలో రవి; కన్యలో 15 తేది వరకు బుధుడు తరువాత తులలో బుధుడు; వృశ్చికంలో కుజ, శుక్రులు; మకరంలో వక్ర గురువు; కుంభంలో కేతువు; మీనంలో వక్ర శని; మకర, కుంభ, మీన, మేషాలలో చంద్రుడు.



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

వృత్తి, వ్యాపార, ఉద్యోగ రంగాలలో జీవనం గలవారికి ఆదాయం బాగుంటుంది. స్వంత పనులకై బాగా శ్రమ పడవలసి వస్తుంది. వారాంతంలో ఆరోగ్యం సరిగా వుండదు. పిల్లలను గూర్చిన సమస్యలు, ఆత్మీయులైన వారి ఆరోగ్య సమస్యలు బాధపెట్టగలవు. దైవారాధన, ప్రయాణాలు ఉంటాయి. కోపగించు కొనక సర్దుకొని పోవలసి వుంటుంది.



వృషభం
(కృత్తిక 2,3,4, పాదాలు; రోహిణి, మృగశీర్ష 1,2పాదాలు)

వృత్తి, వ్యాపారాలలో శ్రమ ఎక్కువగా ఉంటుంది. ఆదాయం బాగుంటుంది. అకాల భోజనం, కుటుంబంలో ఆర్థిక, వివాహ సమస్యలు మనోవేదన కలిగిస్తాయి. వార ప్రారంభంలో ప్రయాణాలు, సభలు సమావేశాలలో పాల్గొనడం, దైవ కార్యాలు చేయడం జరుగుతుంది. కాని ధైర్యం బాగుంటుంది. కార్యానుకూలత ఉంటుంది.



మిథునం
(మృగశిర 3,4పాదాలు; ఆర్ద్ర; పునర్వసు 1,2,3పాదాలు)

ఆర్థికంగా ఈ రాశివారికి బాగుంటుంది. భార్యా పిల్లల అనారోగ్యం, కొత్త వస్తువులు కొనడం, అనవసర ఖర్చులు ఉంటాయి. పనులు స్వశక్తితో నిర్వహించ వీలులేదు. శుభ కార్యాలలో పాల్గొనడం, నిర్మాణాది పనులు చేయడం, కోపం, తొందరపాటు, చిన్న గాయాలు, తగాదాలు ఉండగలవు.



కర్కాటకం
(పునర్వసు 4వ పాదం; పుష్య; ఆశ్లేషలు)

శుభ కార్యాలలో పాల్గొనడం, ప్రయాణాలు, అదనపు ఖర్చులు ఎక్కువవుతాయి. ఆదాయం ఈ రాశి వారికి సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ సభ్యులందు మీ ప్రవర్తన వల్ల అసంతృప్తి. అధికారుల తోడ్పాటుతో పనులందు అనుకూలత, ఇతరులకు పనుల్లో తోడ్పాటు, కొత్త వస్తువులు కొనడం జరుగుతుంది.



సింహం
(మఖ; పుబ్బ; ఉత్తర 1వపాదం)

వారాంతంలో ప్రయాణాలు, శుభ కార్యాలలో పాల్గొనడం, రావలసి బాకీలు లభించడం జరుగుతుంది. ఈ రాశి వారికి ఆదాయం బాగుంటుంది. కాని అన్ని పనులలో ఆందోళన ఎక్కువగా చూపుతారు. అకాల భోజనం, నూతన వ్యాపార భాగస్వామ్యం ఉంటుంది. కుటుంబంలో వివాహ ఉద్యోగ సమస్యలు చికాకును తెచ్చిపెడతాయి.



కన్య
(ఉత్తర 2,3,4 పాదాలు; హస్త; చిత్త 1,2పాదాలు)

వృత్తి, వ్యాపార ఉద్యోగ జీవనం గలవారికి ఆదాయం, ఆర్థిక స్థితి బాగుంటుంది. వారాంతంలో కండర నొప్పులు ఉదర కోశ రుగ్మతలు ఉంటాయి. బంధువుల వల్ల చిన్న చిన్న సమస్యలు తగాదాలు ఉంటాయి. శుభ కార్యాలలో పాల్గొనడం, అదనపు ఖర్చులు పెరగడం జరుగుతుంది. గౌరవ మర్యాదలు బాగుంటాయి.

పంచాఙ్గం

తేది 11 శనివారం విజయదశమి పర్వదినం. చిత్తకార్తె ప్రారంభం.

ముహూర్తాలు

తేది 11 శనివారం ఉదయం 11.40 గంటలకు ధనుర్లగ్నాన వ్యాపార వివాహాలు

తేది 12 ఆదివారం ఉదయం 7.40 లకు తులా లగ్నాన వ్యాపార వివాహాలు.

తేది 15 బుధవారం ఉదయం 7.16 లకు తులా లగ్నాన గృహారంభ, వివాహ, ఉపనయన, వ్యాపార ప్రారంభాలు.

తేది 16 గురువారం ఉదయం 7.42 లకు తులా లగ్నాన గృహారంభ, వివాహ, వ్యాపార ప్రారంభాలు.

రాత్రి గం. 12.34 లకు వివాహ, గృహ ప్రవేశాలకు కర్కాటక లగ్నం.

అక్టోబరు తిథులు
ఆశ్వయుజ శుద్ధ

తే 11	శని దశమి	రా.గ. 9.04 వ
తే12	ఆది ఏకాదశి	రా.గ. 7.00 వ
తే 13	సోమ ద్వాదశి	సా.గ 4.40 వ
తే 14	మంగళ త్రయోదశి	సా.గ 2.20వ
తే 15	బుధ చతుర్దశి	ప.గ. 11.45 వ
తే 16	గురు పౌర్ణమి	ప.గ. 9.28 వ
తే 17	శుక్ర పాడ్యమి	ఉ.గ. 7.20 వ

వ్యాసం
శ్రీనివాసులు, ఎం.ఎ.



తుల
(చిత్త 3,4 పాదాలు; స్వాతి; విశాఖ 1,2,3 పాదాలు)

వార ప్రారంభంలో అప్పులివ్వడం, పెట్టుబడుల వల్ల ఖర్చులు పెరుగుతాయి. కావి ఆశించిన ఆదాయానికి లోటుండదు. కుటుంబ ముఖ్యులు అనారోగ్యంతో బాధ పడతారు. శుభ కార్యాలలో పాల్గొడం, ప్రతిష్ఠా ప్రాకులాడి ఖర్చులు పెట్టడం జరుగుతుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం ;' అనూరాధ; జ్యేష్ఠ)

అన్ని పనులందు శ్రమ ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యం కూడా పరిగా ఉండదు. సత్కర్మలలో పాల్గొంటారు. వారాంతంలో ఆర్థికంగా కష్టపడవలసి ఉంటుంది. కోపం పట్టుదల పెరుగును. భార్యా భర్తలలో ఒకరికి అనారోగ్యం, శుభ కార్య ప్రయత్నాలు వెనుక బడటం ఉంటుంది. అధికారుల తోడ్పాటు ఉద్యోగులకు ఉంటుంది.



ధనుస్సు
(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1వపాదం)

వృత్తి, వ్యాపార, వ్యవసాయాలందు ఆదాయం బాగుంటుంది. వ్యాపార వృద్ధికి, పెట్టుదులకు మంచి అవకాశం లభిస్తుంది. కుటుంబ సభ్యులకు కొద్దిపాటి అనారోగ్యం, స్థిరాస్తుల మూలక పేచీలు కలుగవచ్చు. నిర్మాణాది పనులకు ఖర్చు పెడతారు. అకాల భోజనం, దైవ కార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. బిడ్డల ఖర్చులు, వస్తు నష్టం ఉంటుంది.



మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు; శ్రవణ; ధనిష్ఠ 1,2పాదాలు)

కష్ట పడితేనే పనులను ఇతరుల తోడ్పాటుతో జరుపు కొనగలుగుతారు. వృత్తి, వ్యాపార వ్యవహార రంగాలలో జీవనం గలవారికి ఆదాయం బాగుంటుంది. కుటుంబ సమస్యలు ఇతరులతో అపార్థాలు తొలగిపోతాయి. పథలు సమావేశాలలో పాల్గొనడం, శుభ కార్యాలలో పాల్గొనడం, ప్రయాణాలు ఉంటాయి. గౌరవ మర్యాదలు బాగుంటాయి.



కుంభం
(ధనిష్ఠ 3,4పాదాలు; శతభిష; పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

మానసిక ఆందోళన ఎక్కువగా ఉంటుంది. అయినా పనులు అనుకూల ఫలితాన్నిస్తాయి. వార ప్రారంభంలో వృత్తి, వ్యాపారాలలో స్తబ్ధత ఉండి వారాంతంలో మంచి ఆదాయం ఉంటుంది. శుభ కార్యాలలో పాల్గొనడం, ప్రయాణాలు, అధికారుల తోడ్పాటు బాగుంటుంది. బాకీలు లభించే అవకాశాలున్నాయి. కొత్త పెట్టుబడులు, వ్యాపార ప్రారంభ ప్రయత్నాలు ఉంటాయి.



మీనం
(పూర్వాభాద్ర 4వపాదం; ఉత్తరాభాద్ర; రేవతి)

కుటుంబ సమస్యలు, భేదాభిప్రాయాలు క్రమంగా తొలగిపోతాయి. రావలసి బాకీలు లభించగలవు. ఆర్థికంగా కొన్ని ఇబ్బందులున్నా ప్రమాదం లేదు. శుభ కార్యాలలో పాల్గొంటారు. స్వల్పంగా అనారోగ్యం ఉంటుంది. అధికారుల మిత్రులతో కాలక్షేపం తోడ్పాటు బాగుంటుంది. గౌరవ మర్యాదలు బాగుంటాయి.

జనవాణి

3 పేజీ కొరవ

ఆ ఇద్దరూ దళిత సేవ చేసారు!

జమిన్‌రైతు ప్రచురించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్. దేవదానం వ్యాసాలకు, న్యాయవాది సుందర రావు ప్రతిస్పందన తీరు ముదావహంగా వుంది. భారత్‌లో మానవ సమాజం కులాల పేరిట ముక్కచెక్కలు కావడం ఎప్పుడో జరిగి పోయింది. కాని ఇప్పుడు జరుగుతున్న చరిత్ర భీతావహంగా వుంది. ఒకే దేహంలో వివిధ అవయవాల వలె వుండవలసిన, వివిధ కులాల వారి మధ్య పరస్పర శత్రుత్వాలు ప్రబలి పోయాయి. విషయ పరిజ్ఞానం లేని రాజకీయ వాదులు ప్రజలలో ద్వేషభావాలు రెచ్చగొడ్తున్నారు. విద్యాధికులు సైతం గాంధీ, అంబేద్కర్‌లు దళిత జాతి అభ్యున్నతికి చేసిన త్యాగాలు మర్చి పోతున్నారు. ఆ ఇద్దరినీ వేరుచేసి మాట్లాడు తున్నారు. ఈ భావన మంచిది కాదు. ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పిన దేవదాసం గారు అభినందనీయులు.

నెల్లూరు శారదాకుమార్

అంతరిక్ష విజయం

పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన పిఎస్‌ఎల్‌వి-సి1 వాహక నౌక, ఐఆర్ఎస్-1డి ఉపగ్రహాన్ని విజయవంతంగా అంతరిక్షం లోనికి తీసుకెళ్లింది. అగ్రరాజ్యాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశానికి సహాయ పడను పూర్తిగా నిరాకరించాయి. కాని మొక్కవోని ఆత్మవిశ్వాసంతో మన శాస్త్రజ్ఞులు ముందడుగు వేశారు. ప్రతి భారతీయుడూ సగర్వంగా ఉప్పొంగి పోయేంత స్వయం సమృద్ధిని అంతరిక్ష విజ్ఞానంలో సంపాదించారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఎదురు దెబ్బలు, సాంకేతిక ఇబ్బందులు సహజమే. వాటిని ఇస్రో ప్రస్తుత అధిపతి కస్తూరి రంగన్ నేతృత్వంలోని శాస్త్రజ్ఞుల బృందం అధిగమించి తీరుతుంది. రాబోయే కొన్నేళ్లలో ఈ రంగంలో మన కీర్తి బావుటా అగ్రరాజ్యాలను తలదన్నేట్లు ఎగరడం ఖాయం.

నెల్లూరు వాస్తు రామచంద్ర

కాంగ్రెస్ నేతలు వాస్తవాలను గ్రహించాలి

కాంగ్రెస్ పార్టీ నేతలు దేశ ప్రజల మనోగతాన్ని అర్థం చేసుకోలేక పోతున్నారు. ప్రజా సంక్షేమం కన్నా వ్యక్తిగత సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రజల్లో అలుసై పోయారు. పార్టీ నాయకులు చెప్పేదొకటి, చేసేదొకటి. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకుల మధ్య పేచీలను తెలుగు దేశం పార్టీ చక్కగా వినియోగించుకో గలుగుతున్నది. చంద్రబాబు నాయుడు మాయమాటలు చెప్పి కోట్ల రూపాయల పన్నుల భారాన్ని ప్రజలపై వేశారు. కాని ప్రజల నిరసనను కాంగ్రెస్ పార్టీ సరిగ్గా వినియోగించు కోలేక పోయింది. అధికారం లేని సమయాల్లో ప్రజలతో కలిసి పనిచేసే కాంగ్రెస్ నేతలు కరువై పోతున్నారు. ఈ పద్ధతి మంచిది కాదు. నెల్లూరులో స్వాతంత్ర్యస్వర్ణోత్సవాలను పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి జనార్ధన రెడ్డి ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమానికి అన్ని వర్గాల నేతలొచ్చి, తామంతా ఒకటేనని ప్రజలకు చాటాలి. లేకుంటే ప్రజల్లో మరింత చులకనై పోతారు.

గూడూరు ఆవుల కొండయ్య

అగ్నిమిత్రగారి పురుషవాదం

సెప్టంబరు 29 తేది జమిన్‌రైతు సంచిక 'రాయి–తురాయి' శీర్షికలో "తిరుగుబోతు స్త్రీ మూకలో స్వచ్ఛమైన ప్రేమానుభూతి హుళక్కి" అన్నారు. మరి ఇటువంటి పురుషుల మాటేమిటి? వెనుకటికి గొప్ప మేధావిగా గుర్తింపబడి అందరి మన్ననలు పొందిన ఒక వైస్ ఛాన్సలర్‌ను ఆయన సన్నిహిత మిత్రుడు, ఎందుకు వివాహం చేసుకోలేదని అడిగారట. పాలు దొరుకుతుంటే ఆవు ఎందుకోయ్ అని ఆయన చిరునవ్వులు చిందించారట. ఈనాటికీ మేధావుల చర్చలో ఆ కోణ తరచూ చోటు చేసుకొంటున్నది. ఈ విషయం భరధ్వాజ, అగ్నిమిత్రల వంటి మేధావులకు తెలియక పోవడం అసంభవం. వున్నత పదవిలోని ఆ మేధావిలోని "పరకాంతాభిగమనేచ్ఛను" అందరూ మెచ్చుకొనే వుంటారు. లేడీ వైస్ ఛాన్సలర్ ఎవరైనా ఈ విధంగా అని వుంటే కండకావరంతో కొవ్వెక్కి మన్నూ, మిన్నూ కానని కామోల్బణ ప్రేరితాలని నిందించే వారు. స్త్రీ గానీ, పురుషుడు గానీ ఈ విధంగా ప్రవర్తించేందుకు గల కారణాలపై నిష్పాక్షికమైన పరిశోధన అవసరం. సమాజంలో సెక్స్ మీద ఒక పొరపాటు అభిప్రాయం వుంది. మానవుల్లో కూడా జంతువుల్లో జరిగినట్లే కేవలం హార్మోన్ల ప్రభావంతో జరిగే మెకానికల్ ప్రక్రియ అన్నట్లుగా భావింప బడుతూ వుంది. ఈ పొరపాటు భావం 'స్త్రైరిణీ ప్రవృత్తి గల చపలేక్షణులనూ' గ్రంథసాంగులనూ ప్రేరేపిస్తుంది. కాని నిజానికి స్త్రీ పురుషుల మధ్య పరస్పర గౌరవం, ప్రేమను భూతులతో నిండిన ప్రణయం మానసి కోల్లాసంతో బాటు ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తుంది.

నెల్లూరు డా. ఐ రాజగోపాలరెడ్డి

యాభైఏళ్లక్రితం

3 వ పేజీ కొరవ

సయ్యద్ బాబు, షేక్ భాషామొద్దిన్ అనే నలుగురిని అరెస్టు చేసి 10 రోజులు రిమాండులో ఉంచారు.

బ్రాందీ బాటిల్లు

కుల్లూరు దరిమడుగు వెంకట సుబ్బయ్య పడకలో 4 బ్రాందీ బుడ్లు 1 లేది కలువాయి బస్సులో ప్రయాణిస్తుండగా పోలీసు పట్టుకొని సొంత పూచి మీద వదిలారట.

పల్లెటూళ్లు

మొగళ్లూరు

ఎవరికన్నా నడుములు నొప్పిగా వుంటే కనిగిరి మొగళ్లూరు రోడ్డులో ప్రయాణం చేశారంటే శాశ్వత నివారణం – వైద్యరత్న

మారెళ్ల

ఏండువ గండి పాలేరు ప్రాజెక్టును ప్రారంభిం చేందుకు యిహ ఆలస్య మెందుకు? – బీటి కాపరి

కొరవలూరు

ఈ 1 తేది అనిబెసెంటు శతవార్షికోత్సవం జయప్రదంగా జరిగింది. నేలనూతల సుబ్బరాయుడు, సుబ్బరామయ్య గార్లు ఉపన్యసించారు.

సూళ్లూరుపేట

చుట్టు ప్రక్కల గ్రామాల్లో అరవభూమి రామచంద్రా రెడ్డి ప్రభృతులు సంచారం చేస్తూ, అమాయకులగు హరిజనులకు లేనిపోని మాటలు చెప్పి, దురాశలు కల్పించి, రైతుల మీదకు రెచ్చగొట్టి, రైతులకు హరిజనులకు పొసగనీయ కుండా ప్రచారం చేస్తున్నారు. ఇదంతా వాళ్ల స్వార్థం కొరకే జాగ్రత్త! - మునుస్వామి రెడ్డి



మరువూరు కోదండరామిరెడ్డి జయంతి సభలో వక్త డాక్టర్ ఉండేల మాలకొండారెడ్డిని సన్మానిస్తున్న బి.వి. కృష్ణారెడ్డి. ఎం. తరుణోందు శేఖరరెడ్డి. ప్రక్కన ఉన్నది వి.వి. రమణారెడ్డి, తుగస్వారెడ్డి వెంకురెడ్డి.

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

1989లో రాష్ట్రపతి అవార్డు పొందిన వై శ్రీనివాస రావు జ్ఞాపికను బహుకరించారు. సంస్కృత కళాశాల మాజీ ప్రిన్సిపల్ కెవిన్ రామానుజాచార్యులు, ఇదే కళాశాలలో రీడర్ డాక్టర్ అమృతవాక్కుల శేషకుమార్ సభలో మాట్లాడారు. సంస్థ కార్యదర్శి పి. నాగభూషణ రావు స్వాగతం చెప్పి వందనాలు చెల్లించారు.

కౌన్సిలర్ల స్ఫూర్తితో కష్టపడుతున్నాను!

తన సహచరులైన కౌన్సిలర్ల స్ఫూర్తితోనే తాను కష్టపడి పనిచేస్తున్నట్లు మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి చెప్పారు 5 తేది వార్డుల్లో జన్మభూమి పనులను సమీక్షిస్తూ, అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కౌన్సిలర్లలో ఉన్నం బసవయ్య, ఉషారాణి, కెవి రాఘవరెడ్డి తనకు ఆదర్శమని, వీరు నిరంతరం ప్రజల మధ్యన వుండి పనిచేస్తుంటారని ఛైర్మన్ వీరిని ఆకాశానికి ఎత్తిమాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంలో టౌన్‌లో పలు రోడ్లు సిమెంటు రోడ్లుగా మారాయి. ఇక నుండి వార్డుల్లో పర్యటించి స్థానిక ప్రజలతో ముఖాముఖి చర్చలు జరిపి, సమస్యలు తెలుసు కొంటానని ఛైర్మన్ ప్రకటించారు. టౌన్‌లో శివారు ప్రాంతాలైన దర్గామిట్ట, వేదాయపాళెం, వెంగళరావు నగర్, బాలాజీ నగర్, ఎసి నగర్‌లకు ఎక్కువ నిధులు కేటాయించాలని బసవయ్య, ఉషారాణి, కెవి రాఘవరెడ్డిలు ఛైర్మన్‌ను సభాముఖంగా కోరారు.

పోతన జయంతి సభ

నెల్లూరు వర్తమాన సమాజం పోతన మహాకవి జయంతి సభను 19 తేది టౌన్‌హాల్‌లో నిర్వహిస్తుంది. పండితులు గోసుకొండ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగే సభలో ప్రొఫెసర్ తుమ్మపూడి కోటేశ్వర రావు 'భాగవతం – శ్రీకృష్ణ సౌందర్యం' అనే అంశంపై మాట్లాడతారు. సభాపోషకులు డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి వక్తను సన్మానిస్తారని సమాజం అధ్యక్ష కార్యదర్శులు పిపి రమణారెడ్డి, పొన్నాల రామసుబ్బారెడ్డి తెలియ జేస్తున్నారు.

మునిసిపల్ విద్యుత్ ఉద్యోగుల నిరసన

ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ (స్ట్రీట్ లైటింగ్) విభాగం పిలుపు మేరకు విద్యుత్ విభాగ ఉద్యోగులు నిరసన తెలియ జేసారు. 6 తేది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. 1 తేది నుండి 4 తేది వరకు తాము దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, రోజుకు 100 కార్డులు హైదరాబాదులోని కమిషనరేట్‌కు పోస్ట్ చేశామని వివరించారు. ఈ కార్యక్రమం ఉద్యోగుల సంఘం వాయకులు సుబ్బారెడ్డి ఎ రమేష్, పి ఆనంద కుమార్‌ల నేతృత్వంలో జరిగాయి.

అవోపా ఆధ్వర్యంలో ఉచిత వివాహం

నెల్లూరు ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారు14 తేది పప్పుల వీధిలోని వేద సంస్కృత పాఠశాల భవనంలో ఉచిత వివాహాన్ని జరిపించారు. నవ దంపతులు మేడా శ్రీధర్, సుమతిలకు అవోపా సభ్యుడు పైడిమర్రి రమణయ్య దంపతులు మంగళ సూత్రాలు అందించారు. వీటితో పాటు వస్త్రాలు, కొత్త కాపురానికి కావల్సిన కొన్ని వస్తువులు కానుకగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివాహ విభాగ్ కమిటీ ఛైర్మన్ ఎన్‌వి కృష్ణయ్య, అవోపా అధ్యక్షుడు ఎం నరసింహా రావు, మహిళా విభాగ్ అధ్యక్షురాలు కె సరోజిని తదితరులు హాజరయ్యారు.

చిత్రలేఖన పోటీల్లో విజేతలు

సింహపురి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 2 తేది స్టోన్‌హౌస్ పేటలోని తడికల బజారు సెంటరులోని నెహ్రూ బాల కేంద్రంలో స్కూలు పిల్లలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించింది. సీనియర్స్ విభాగంలో మల్లికార్జున్, వంశీకృష్ణ, డి కిరణ్ విజేతలుగా నిలిచారు. జూనియర్స్ విభాగంలో ఎన్‌వి శరత్ చంద్ర, వి అమర్‌నాథ్, ఎం శ్రీనాథ్‌లు విజేతలుగా ఎంపిక చేశారు. పోటీలకు ముందు నిర్వహించిన చిత్రలేఖన శిబిరంలో ఎ రాజసింహ, శిల్పి మునికుమార్ నాయుడు, చిత్రకారుడు ఎవి సుబ్బారావు, కె రామారావు, శ్రీమతి నిలోఫర్ బేగం ఈ కళలో మెలుకువలను విద్యార్థులకు వివరించారు.

షేర్‌లోకం

2 వ పేజీ కొరవ

అంబేద్కర్

రెండవ పేజీ కొరవ

ఒప్పుకోవాలి – అంబేద్కర్ గారిని తప్పు పట్టరాదు.

మరోచోట "కుల వ్యవస్థ సమూలంగా నాశనం కానిదే అస్పృశ్యత నివారణ కాదని చెప్తూ, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా తన పూర్తి సమయాన్ని వుపయోగించి, పోరాటం సాగించమని గాంధీజీని అంబేద్కర్ కోరారు. ఇందులో స్వాతంత్ర్య ఉద్యమం నుండి గాంధీజీని తప్పించాలనే దుస్సంకల్పం స్పష్టంగా కనబడు తుంది," అన్నారు. దేవదానం ఈ స్టేట్‌మెంట్‌లో అంబేద్కర్‌కి దేశభక్తి లోపించింది అన్న ధ్వని వినవస్తుంది. దేవదానం ఆరాధించే గాంధీగారే, 'అంబేద్కర్ పదహారణాల దేశభక్తుడు' అని చెప్పారు. ఈ వాక్యాన్ని గాంధీయిస్టులు ఎట్లా విస్మరించ గలిగారు?

గాంధీ పై వాక్యాన్ని అనాలోచితంగా అనలేదు. 1932లో జరిగిన రెండవ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో అంబేద్కర్ బ్రిటిష్‌వారు మా దేశాన్ని వదిలిపెట్టి పోవాలి (The British shuld quit India) అన్నారు. ఈ వాక్యాలు విన్నందు వల్లనే గాంధీగారు అంబేద్కర్ దేశభక్తిని శంకించ లేదు.

ఇక్కడ మరో విషయం గమనించాలి. అంబేద్కర్ 1932లో "క్విట్ ఇండియా" అని లండన్‌లో చెప్పితే, పది సంవత్సరాల తర్వాత గాంధీ బొంబాయిలో క్విట్ ఇండియా తీర్మానం చేయించి బ్రిటిష్ వారి మీద తన అంతిమ పోరాటాన్ని ప్రారంభించారు.

అంతేకాదు ప్రారంభంలో గాంధీగారు అంటరాని తనాన్ని మాత్రమే వ్యతిరేకించారు, కులవ్యవస్థను వ్యతిరేకించ లేదు. కానీ తరువాతి కాలంలో కులవ్యవస్థ పోనిదే అంటరాని తనం పోదు అన్న అంబేద్కర్ నమ్మకాన్ని గాంధీగారు స్వీకరించారు. అందువల్లనే చివరి రోజుల్లో గాంధీగారు కులాంతర వివాహాలకు మాత్రమే హాజరయ్యేవారు. ఈ విషయంలో కూడా గాంధీగారు వయస్సులో తనకన్నా చిన్నవారైన అంబేద్కర్ బాటలో నడిచారని చెప్పవచ్చు.

(మిగతా పైవారం)

షేర్లమాయ

2వ పేజీ కొరవ

కోవడం లేదు. ఫలితంగా ఎన్‌ఎస్‌ఇ పాత షేర్లు అమ్ముకోవడానికి తప్ప ఎందుకూ పనికి రావడం లేదు. కంప్యూటర్ ట్రేడింగ్ స్క్రిప్యులిపస్‌లో పాదం పెడితే వళ్లు కాలిపోతున్నది. సింగిల్ నంబరు అందులో వ్యాపారం చేయలేయేవారు ఆర్థికంగా దివాలా తీసే ప్రమాదం అధికం.

ఈ సమస్య చాలరస్పట్లు త్వరలో ప్రభుత్వం బదలా విధానం ప్రవేశ పెట్టబోతుంది. 1992లో ఈ బదలా పల్లనే హర్షద్ మెహతా వంటివారు తమ మోసాలను విచ్చలవిడిగా చేయగలిగారు. ఇప్పుడు దాన్ని తిరిగి ప్రవేశపెడితే జరిగేది అనర్థం తప్ప, ఉపకారం కాదు. కాని ఆర్థిక సమస్యలతో సతమత మౌతున్న ఆర్థిక మంత్రి పబ్లిక్ సెక్టార్ కంపెనీల డిస్ ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా సత్వరం 7 వేల కోట్లు రాబట్టు కోవడానికి ఈ నిర్ణయం తీసుకొంటున్నారు.

* * *

భారతీయ ఉపగ్రహం ఇన్‌సాట్ 2డి విఫలం కావడం వల్ల లక్ష్యం 3 తేది నుంచి ట్రేడింగ్ లేదు. ఒకవేళ అది పనిచేసినా 15 తేది వరకు ఇన్వెస్టర్లు మార్కెట్‌లో ప్రవేశించే అవకాశం గస్కువ.

చంద్రబాబు

మొదటి పేజీ కొరవ

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ సమస్య వచ్చి పడడంతో పాపం చంద్రబాబుకు చలి జ్వరం వచ్చేసింది. ఎప్పుడు ఏ ఇబ్బంది ఇరకాటంలో పెట్టినా నేర్పుగా తప్పించుకొనే నైపుణ్యమున్న చంద్రబాబు, ఇప్పుడు మోహన్‌బాబు చికాకును మాత్రం తట్టుకోలేక పోతున్నాడు. అప్పటికీ ఆయన - ఈనాడు దిన పత్రిక, ఈ టివిలలో మోహన్‌బాబు విమర్శల వివరం రాకుండా జాగ్రత్త పడ్డారు. రామోజీరావు తనపై ఈగ వాలనివ్వడు కాబట్టి - మోహన్‌బాబు మాటల ఈటెల పోట్లు ప్రజలకు తెలియకుండా చూసుకొనగల్గాడు. అయితే మోహన్‌బాబు అంతకంటే తెలివిగా జెమినీ టీవీలో ప్రత్యేక ప్రసారంగా తన ఉపన్యాసాన్నంతటినీ ప్రసారం చేయించాడు. చంద్రబాబు జూబిలీ హిల్స్‌లో కట్టిన భవనాలను, ఎయిర్ పోర్టుకెదురుగా ఆక్రమించిన స్థలాలను ఆ ఉపన్యాసంలో ప్రస్తావించాడు. ఆ సమాచారం ప్రజలలో చర్చకు వచ్చేసింది. జెమినీ టివి ఇదే ధోరణిలో తన వ్యతిరేక కార్యక్రమాలను ప్రసారం చెస్తే తను కోట్లు ఖర్చు పెట్టి ఈనాడు తదితర దినపత్రికల యజమానులను, టివిని కొనుగోలు చేసిన ఫలం తనకు దక్కకుండా పోతుంది. సమాచారం ప్రజలకు చేరితే జరిగే ప్రమాదం తనకు తెలుసు కాబట్టి - పత్రికా విలేఖరులను పసిడి వర్ణంతో ముంచెత్తుతూ, వారి చేతులు కట్టిపడేసి వుండినాడింత కాలం. హైదరాబాద్‌లో ఒక్కొక్క విలేఖరీ - కోట్లకు పడగలెత్తేటట్లు చేశాడు చంద్రబాబు. మోహన్‌బాబు ఆ రక్షక వలయాన్ని జెమినీ టీవీతో ఛేదించాడు.

సినిమా

9 వ పేజీ కొరవ

'డిసాల్వ్' షాట్ లాగా) ఆయనకు ఏమీ బోధ పడక కొందరు ఘనాపాటీలను సంప్రదిస్తే, "బిల్వ చెట్టు దైవకమైనది. దానిని నరికించడం దోషం", అన్నారట. వెంటనే విశ్వనాథ్ ఆ స్థానంలో కొత్త మారేడు సృష్టి కూడా తీయించారు. "మునీశ్వరుడు ఆ బిల్వ చెట్టు నుండి దిగి, నూతి నీళ్లతో స్నానం చేసి, మడిగా గుడికి వెళ్లి పూజించి వస్తుంటారు. అప్పట్నుంచి నా మనసు ప్రశాంతంగా వుంది. చక్కెర పొంగలిని ఆ బిల్వ చెట్టు వద్ద కొంత వుంచి, ఆ తర్వాత పేదసాదలకు పంచిపెట్టి ఏర్పాటు చేశాను", అన్నారు విశ్వనాథ్.

నటనలో శ్రమ

'దొంగ జమీన్' చిత్రంలో రిక్షావాలా పాత్ర ధరించడానికి ముందు స్వర్గీయ బలరాజ్ సాహ్ని కొన్ని వారాల పాటు కలకత్తా నగరంలోని రిక్షావాలాల మధ్య గడిపి, వారి అలవాట్లు, ఆచార వ్యవహారాలు క్షుణ్ణంగా పరిశీలించాడట. ఆ చిత్రం అంతటా డూప్ లేకుండా తానే స్వయంగా రిక్షా లాగాడు. అంతే కాదు, మేకప్ బదులు తన ముఖానికి, చేతులకు మురికి పూసుకుని మరీ జీవించాడా పాత్రలో.

జాలీ

కాలేజీ కాలక్షేపం కోసం కాదు. అది ఒక యోగశాల అని ప్రతి విద్యార్థీ ఈ చిత్రం ద్వారా తెలుసు కుంటాడు. అన్నారి దిలీప్ కుమార్, ఈయన దర్శకత్వం వహించే "జాలీ" చిత్రంలో అబ్బాస్, కౌసల్య, సాక్షి శివానంద్, ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం, కుష్బూ, అన్నపూర్ణ, రాజా రవీంద్ర, పిఎల్ నారాయణ, ఐరన్‌లెగ్ శాస్త్రి, కెకె శర్మ పాత్రధారులు. మాటలు విజయ్, స్వామి, సంగీతం కో

నా హృదయంలో నిదురించే చెలీ

చిక్కటి ప్రేమకథా చిత్రం. నాయిక కోసం అన్వేషణ సాగుతోంది, అన్నారు ఆదినారాయణ. ఈయన కథ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహించే 'నా హృదయంలో నిదురించే చెలీ' చిత్రంలో నవీన్ వడ్డే హీరో. చక్రవర్తి, చలపతి రావు, గణేశ్, రమాప్రభ, తిరుపతి ప్రకాష్ ఇతర పాత్రధారులు

Before the Principal Motor Accidents Claims Tribunal, Nellore.

O.P.No: 18/97

Between
Jetti Rajesh being minor rep. by his n.f. father Venkata ramireddi ... Petitioner

Vs

Smt. Paruchuri Naga-rathnamma and another ... Respondents

Notice to 1st respondent

Smt. Paruchuri Naga-rathnamma W/o. Nagaiah Naidu, owner of the Trax Jeep A.P.26B 2025, D.No.17/22, I.C.S.Road, Gudur post and mandal, Nellore District.

Please take notice that inspite of several notices to you by court and post, it became impossible to serve it on you. So take notice that the above claimant filed compensation petition against you and so you have to appear before the above tribunal at 10.00 A.M on 11-2-1998 either in person or through an advocate and file your objections if any. Other wise you will be set exparte and judgement will be given on merits.

C. MALAKONDAIAH

స్వర్ణోత్సవ సంబరాలు, ఆడంబరాలు

ఎన్ని తంటాలు పెడితే ఏమి – కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సీతారాం కేసరి ఈ రోజు (10 తేది) సింహపురి పవిత్ర భూమిని తమ పాదస్పర్శతో పునీతం చేయబోతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో విచ్చేసిన ఇందిరమ్మ, రాజీవయ్యలు ఎప్పుడు వచ్చినా జయజయ నినాదాలతో ఝుంఝూం మారుతంగా స్వాగతించి, నీరాజనా లర్పించిన వారి పదవీ వారసత్వం తప్ప ప్రజాకర్షక గుణం లేశమైనా లేని సీతారం కేసరిని ఘనంగా స్వాగతించడానికి సన్నద్ధు లౌతున్నారు.

చిక్కులు, చికాకుల మయంగా కన్పించి నప్పటికీ సింహపురి స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సంబరం ఆడంబరంగా జరిగి పోబోతూంది. ఈ పత్రిక పాఠకుల చేతికందేసరికే కేసరి హెలికాప్టర్ వెదజల్లే దుమ్ము నెల్లూరీయుల కళ్లలో దట్టంగా పడిపోయే వుంటుంది. కేవలం స్వర్ణోత్సవాలుగా కాకుండా – దొరికిన ఈ అవకాశంతో దీన్ని కాంగ్రెస్ సమైక్య వేదికగానూ ప్రదర్శింప జేయడానికి నేదురుమల్లి జనార్దన రెడ్డి చేసిన కృషి ఫలించింది. ఒక్క విజయభాస్కర రెడ్డి మినహా తతిమా రాష్ట్ర నేతలందరూ నెల్లూరుకు వలస రాబోతున్నారు. అది వలస కాదు – వరద అన్నా తప్పుకాదు. అప్పటికీ విజయభాస్కర రెడ్డి గట్టిగా, రెండు చేతులూ అడ్డం పెట్టి, దానికి అడ్డంగా తన ఏడడుగుల భారీకాయాన్ని పడవేసి మరీ ఆపడానికి ప్రయత్నించారు. కాని ఏమి ఫలం? ఒక్కరూ ఆ పెద్దాయన మాట విన్పించు కోలేదు; కోరిక మన్నించ లేదు.

> నెల్లూరు పుర వీధులు
> జన సముద్రాలయ్యేట్లున్నాయి

డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి, జి. వెంకటస్వామి, కమాలుద్దీన్, వి. హనుమంతరావు, కె. రోశయ్య, సి జగన్నాథ రావు, నన్నపనేని రాజకుమారి, పి. ఉపేంద్ర, పిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్, కేంద్ర నాయకుడు ఆరొకె ధావన్ తదితరు లందరూ ఈ వార్త వ్రాసే సమయానికే పెట్టెలు సర్దుకొని, విమానాలు, రైళ్లు ఎక్కేశారు. సీతారాం కేసరి కోసం మద్రాసు విమానాశ్రయంలో పవనహంస హెలికాప్టర్ రెడీగా వేచి వుంది.

అనుకున్న దానిలో ఒక్కటి మిస్ కాకుండా ఏర్పాట్లన్నీ పరుసబెట్టి జరిగిపోయాయి. 14 స్మారక ఆర్చీలు, వందలాది బ్యానర్లు, వీలల్లో మువ్వన్నెల జెండాలు, పంచవర్ణాల వాల్‌పోస్టర్లు టానంతా పరుచుకొని పోయి వున్నాయి.

27 ప్రత్యేక శకటాలు సిద్ధమై వున్నాయి. 500 వరకు ట్రాక్టర్లు, లారీలు, బస్సులలో తరలి రావడానికి జనం సిద్ధంగా వున్నారు.

కార్యక్రమం ఉదయం 10.30 గంటలకి ప్రారంభ మౌతుంది. రాజీవ్ గాంధీ విగ్రహం ఆవిష్కరణ; యూత్ కాంగ్రెస్ ర్యాలీ ప్రారంభోత్సవం. మధ్యాహ్నం 1 గంటకు ఆత్మకూరు బస్టాండు నుంచి ఊరేగింపు ప్రారంభ మౌతుంది. ఆరొకె ధావన్ జెండా వూపుతారు. గాంధీ బొమ్మ దగ్గర ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పైనుంచి సీతారాం కేసరి వూరేగింపును తిలకిస్తారు.

ప్రదర్శనలో ముందు శకటాలు వస్తాయి. మొత్తం ప్రదర్శనకు నాయకత్వం స్వాతంత్ర్య సమర యోధుడు దామవరపు ఆంతోని గారిది. శకటాల మధ్యలో తోలు బొమ్మలాట, బొట్ట బొమ్మలు, కోలాటం, పండరి భజన వంటి కళా ప్రదర్శన లుంటాయి. తర్వాత డిసిసి అధ్యక్షుడు సివి. శేషారెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు గాంధీ టోపీ, మువ్వన్నెల క్రాస్ బెల్ట్, కాంగ్రెస్ జెండాలు ధరించి కవాతు చేస్తారు. గుంటూరు నుంచి తెప్పించిన గుర్రాలు డ్యాన్స్ చేస్తాయి; అలంకరించిన 50 కాడెద్దులు ప్రదర్శన చేస్తాయి. బ్యాండు మేళం వుంటుంది.

మధ్యాహ్నం 3 గంటలకు ఏఆర్ హెస్కూలు మైదానంలో సభ.



మాగుంట సుధాకరరెడ్డి, ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం, జి. నిర్మలమ్మ, ఉండేల మాలకొండారెడ్డి, డాక్టర్ ఎ. జగదీశ్, కోటంరాజు విక్రమరావు, దామవరపు ఆంతోని, పొన్నాల రామసుబ్బారెడ్డి, కె. వెంకట్రామిరెడ్డి, వై. శ్రీనివాసరావు, జమిన్‌రైతు పత్రికలను సత్కరిస్తారు. సత్కారం చాలా విశిష్టమైనది. ఒక వెండి పళ్లెం, అందులో తిరుపతి వెంకన్న ప్రసాదం, పట్టు వస్త్రాలు, శాలువ, పెంబర్తి కళాకారులు రూపొందించిన మెమెంటో వుంటాయి.


యూవాదిరెడ్డి, కాసుకిరాం మినహా తతిమా కాంగ్రెస్ వాదులందరూ వళ్లు వంచి పనిచేయబట్టి ఇన్ని ఏర్పాట్లు సాధ్యమయ్యాయి. బజార్జనరెడ్డి ఎప్పుడూ లేనిది నెల్లూరులోనే మూడు రోజుల నుంచి మకాం పెట్టి వాల్‌పోస్టర్ అతికించే దగ్గర్నుంచి, స్టేజికి గుడ్డకట్టే పరకు ప్రతి అంశాన్నీ అతి నిశితంగా పరిశీలించి, పర్యవేక్షించారు. ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, పనబాక లక్ష్మి, సివి. శేషారెడ్డి, దివకుమార్ రెడ్డిలకు మూడు రోజుల నుంచి తిండిలేదు, నిద్రలేదు. నేదురుమల్లి పద్మనాభరెడ్డి గారికైతే – రోడ్డు మీద ప్లాట్ ఫారమే పడకటిల్లు; ఆ వయస్సులో ఆయన పడే శ్రమ చూస్తే ఆశ్చర్యం కల్గుతూంది. అందరి శ్రమ ఫలితం – ఈ సంబరంలోని అట్టహాసం.

దేశ (వి) చిత్రం!

–కె. విజయలక్ష్మి

స్వర్ణోత్సవ వేళ
దేశమంతా సంబరాల గోల;
విధిని బడ్డ నాయకుల
ఉద్బోధల బోల
నాలుగు రోడ్ల కూడలిలో
గాంధీ తాత –
నిలువెల్లా వెలవెల!

నేడే ప్రారంభం
అందరికీ ఆహ్వానం



డయాబెటిస్ పరిశోధనా కేంద్రం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా ఒక రక్తపరీక్షల నిపుణురాలు (డాక్టర్ - బయోకెమిస్ట్), ఒక షుగర్‌వ్యాధి నిపుణులు కలసి పనిచేస్తున్న ఏకైక కేంద్రం.

భారతదేశంలో గర్వించదగ్గ డయాబెటిస్ రీసెర్చ్ సెంటర్-మద్రాసులో మధుమేహంలో ఓనమాలు దిద్దుకొని, యుగోస్లేవియాలోని WORLD HEALTH ORGANIZATION డయాబెటిస్ సెంటర్‌లో మధుమేహవ్యాధిలో డిప్లొమా పొంది, అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (బెల్జియం) వారి ప్రతిష్టాత్మకమైన "ఫెల్లోషిప్"ను పొంది, హెల్సింకి (ఫిన్‌లాండ్) నందు డయాబెటిస్‌నందు "ఫెల్లోషిప్"ను పూర్తిచేసుకొని, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డయాబెటిస్ హాస్పిటల్స్: స్టెనో డయాబెటిస్ సెంటర్ - డెన్మార్క్, యూనివర్సిటి సెంట్రల్ హాస్పిటల్ - ఫిన్‌లాండ్ మరియు కెరొలిన్స్కా ఇన్‌స్టిట్యూట్ - స్వీడన్‌లో శిక్షణపొంది, భారతదేశ మధుమేహ పరిస్థితులపై పెక్కు పరిశోధనా పత్రాలను అందజేసి, కోపెన్‌హేగన్‌లో జరిగిన ప్రథమ అంతర్జాతీయ మధుమేహవ్యాధి సదస్సు (FIRST WORLD CONGRESS ON DIABETES) వారిచే "యువశాస్త్రవేత్త" అవార్డు పొంది మరియు ఇంగ్లాండ్, ఆస్ట్రియా, ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, డెన్మార్క్, నెదర్లాండ్స్ మరియు ఫిన్‌లాండ్‌వంటి దేశాలలో జరిగిన అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనిన మన నెల్లూరు షుగర్ వ్యాధినిపుణులు డా॥ అనిల్‌కుమార్‌రెడ్డి ఇప్పుడు షుగర్ వ్యాధులకొరకు ఒక జాతీయస్థాయి హాస్పిటల్‌ను అంతర్జాతీయ వైద్యనిపుణుల సలహాలతో నిర్మించి నేటి నుండి షుగర్ వ్యాధి గ్రస్తులకు తమ డయాబెటిస్ రీసర్చ్ సెంటర్‌నందు అత్యంత ఆధునిక సాంకేతిక పరికరాలతో, అంతర్జాతీయస్థాయి వైద్య విజ్ఞానంతో సేవలనందించనున్నారు.

PREVENTION EDUCATION RESEARCH

షుగర్ వ్యాధి నూతన ప్రక్రియలు
అన్న అంశంపై
డా॥ మోహన్ విశ్వనాథన్
DIRECTOR, MVDSC, CHENNAI.
డా॥ అనిల్‌కుమార్‌రెడ్డి
DIABETES RESEARCH CENTRE,
NELLORE
ప్రసంగించెదరు.

తేది 11-10-97, శనివారం సా॥ 5-00 గంటలకు

అనిల్ డయాబెటిస్ సెంటర్

కస్తూరిదేవినగర్, బిగతేట, నెల్లూరు - 524 001.
ఫోన్స్ : 326161, 329992.

డా॥ అనిల్‌కుమార్‌రెడ్డి. ఐ
షుగర్ వ్యాధి నిపుణులు

శ్రీమతి డా॥ రజిత. సి.
రోగ నిర్ధారణ నిపుణులు